honeybee.org
Vol-12 Issue-3
వెల : రూ. 20/-

సంపుటి 12 సంచిక 3 మార్చి - ఏప్రిల్ 2024

# పల్లెసృజన

www.pallesrujana.org

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక













దూర దృష్టి (విజన్)

# 'పల్లెసృజన' కు "కీ.శే. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్" గారి ఆశీర్వాదం




**అక్టోబర్ - డిశంబర్ 2007 సంచికలో ప్రచురించిన నాటి ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా "పల్లెసృజన"ను ఆశీర్వదిస్తూ వ్రాసిన ఉత్తరం.**

ఎడిటర్ గారికి,

"పల్లెసీమలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలు" అని పెద్దలు చెప్పిన విషయాన్ని నిజం చేస్తూ, తెరచాటున అభివృద్ధి చెందుతున్న పల్లె ప్రతిభను వెలుగులోకి తీసుకొని వస్తున్న 'పల్లెసృజన' త్రైమాసిక పత్రిక (నాడు త్రైమాసిక పత్రిక - నేడు ద్వైమాసిక పత్రిక) పత్రికా రంగంలో ఒక నూతన ఒరవడి సృష్టిస్తోంది.

వివిధ దేశీయ, విదేశీయ ప్రసార సాధనాలు ఆధునిక సమాచారాన్ని అందివ్వడంలో పోటీ పడుతున్న ఈ తరుణంలో వాటికి ధీటుగా, వారికి కూడా తెలియని, అంతు చిక్కని వివిధ పరిశోధనల సమాచారాన్ని సామాన్య పాఠకులకు కూడా అర్థమయ్యే రీతిలో, సులభ శైలిలో, నిత్య దైనందిన జీవితలోని విద్యా, వైద్య, వైజ్ఞానిక విషయాలను ఈ పత్రిక ద్వారా తెలియజేయడం చాలా సంతోషం.

పత్రికా రంగంలో చిరు ప్రాయంలో ఉన్న పుత్రిక, స్థాయిని మించిన సమాచారాన్ని అందించడంలో మీరు చేస్తున్న నిస్వార్థ కృషికి 'పల్లెసృజన' పత్రికా సంపాదకీయ వర్గానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయుచున్నాను.

ఈ పత్రిక దినదిన ప్రవర్థమానమై, అందరికి అందుబాటులో, అనువైన పరిస్థితులను కల్పించ గలదని ఆశిస్తున్నాను.

– డాక్టర్ ముళ్ళపూడి హరిశ్చద్రప్రసాద్

కీ.శే. హరిశ్చంద్ర ప్రసాద్ గారు మాకీ ఉత్తరం వ్రాసే సమయానికి 'పల్లెసృజన' కేవలం 5 సంచికలు మాత్రమే ప్రచురించింది. అప్పుడే వారు 'పల్లెసృజన' గమ్యాన్ని, దిశను నిర్ధారించారు. ఆయన ఆశీర్వాదాలతో నిర్ధారించిన దిశలో పల్లెసృజన 17 యేళ్ళ ప్రయాణం ఎంతో ఆనందకరంగా ఉంది.

**- ఎడిటర్**

సంపుటి-12 సంచిక - 3 మార్చి - ఏప్రిల్ 2024

# పల్లెసృజన

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్– 500 094.
ఫోన్ : 040–40253096, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం**

సంపాదకులు :
**జమ్మలమడక శశిమోహన్**

ఉప సంపాదకులు :
**పల్లె వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త**
**పి. చంద్రకాంత్ శర్మ**
**జాగర్లమూడి దుర్గాప్రసాద్**
**జమ్మలమడక శ్రీకర్**
**డా. కల్పనా శాస్త్రి**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail : narendragrafixhyd@gmail.com

**Rs. 200/-
for 1 year Subscription**

## ఈ సంచికలో.....

* రెండు బోర్లకు ఒకే పంపుసెట్ - పుల్లారెడ్డి అద్భుత సృజన - 4
* సన్నకారు రైతులకు ఊరటనిచ్చిన 'ఖాజా మొయినుద్దీన్' ఆటోకు అనుసంధానం చేసిన పంటల నూర్పిడి యంత్రం - 7
* జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు - 10
* పునాది స్థాయి ఇన్నోవేషన్లతో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి - 13
* 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు - 18
* పామరుల జ్ఞానం విను - చాటు : అదే 'పల్లెసృజన' - 19
* పల్లె జ్ఞానం - 21
* విలక్షణ ప్రయోగశీలి, మట్టి మనిషి మన చింతల వెంకట్ రెడ్డిని వరించిన 'పద్మశ్రీ' పురస్కారం - 24
* ఎన్ఐఎఫ్ వారి 'ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్-2023) పురస్కారాలు - 26
* ఆయుర్వేద జ్ఞాన మథనం - 29
* స్పందన - 31

**కవర్ లోపలి పేజీల్లో ...**

2007లో "కీ.శే. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్" గారి ఉత్తరం ద్వారా 'పల్లెసృజన' కు ఆశీర్వాదం

**మధ్య పేజీలో :**

మార్చి – ఏప్రిల్ 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాలు

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix,** 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. –500094. Telangana State, Editor : **J. Sesimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Nam Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# గ్రామాభివృద్ధి - గ్రామ స్వయం సమృద్ధి

గ్రామాభివృద్ధి నిరంతరాయంగా జరగాలంటే, పల్లె యువతపై ఎక్కువ ధ్యాస పెట్టాలి. యువతను గ్రామాల్లో సరియైన పనుల్లో వాడుకుంటే గ్రామాభివృద్ధి, గ్రామ ప్రజల అభివృద్ధి ఎందుకు జరగదు? ఒక ప్రక్క కూలీలు వ్యవసాయానికి లభించటం కష్టమవుతోంది అంటున్నారు రైతులు. మరోవైపు నిరుద్యోగ సమస్య పెరుగుతుంది అని ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. గత ఇరవై సంవత్సరాల్లో గ్రామ యువత చదువుపై శ్రద్ధ చూపటంతో హైస్కూలు, ఇంటర్, డిగ్రీ చేసిన వాళ్ళ సంఖ్య పెరిగింది. ఈ శతాబ్దంలో పుట్టిన వారిలో నిరక్షరాస్యులు చాలా అరుదు. ఇందులో మగవారి సంఖ్య ఎక్కువ. ఈ చదువుకున్న వారు గ్రామాల్లో వ్యవసాయం చేయడం నామోషీగా ఉన్న సమాజ దృష్టికోణం పర్యవసానంగా వ్యవసాయ కూలీ పని చేయటం లేదు. అలాగే కుటుంబ వ్యవసాయంలో సహాయం చేసినప్పటికీ వారికి ఏ కూలీ రాదు కాబట్టి వారు నిరుద్యోగులుగానే ఉంటున్నారు. ముఖ్యంగా యువతులు ఈ కోవలో ఎక్కువగా ఉంటారు. ఒకవేళ వారు వ్యవసాయకూలిపని చేసినా, వారి ఆదాయం ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం కంటే తక్కువగా ఉండటం వలన వారంతా దారిద్ర్య రేఖకు దగ్గరవుతున్నారు.

62 శాతం వ్యవసాయ కూలీలు కనీస వేతనంకన్నా తక్కువగా సంపాదిస్తున్నారని అంతర్జాతీయ శ్రామిక సంస్థ తెలిపింది. చదవకుంటేనే అభివృద్ధి లేదు, ఆదాయం ఉండదు. చదువుకుంటే తగ్గ ఉద్యోగాలు గ్రామాల్లో లేవు, ఆదాయం లేదు. గ్రామాల్లోని యువతకు ఇదొక పెద్ద మీమాంస. ప్రభుత్వ గణాంకాల ప్రకారం గ్రామాల్లో యువతకు 29 శాతం మించి ఉద్యోగాలు లేవు. యువతకు అందుబాటులో వున్న మరో తోవ ఉద్యోగాలకై వలస పోవటం. ఈ వలసలు రాను రాను పెరుగుతున్నాయి. పట్టణాల్లో గ్రామ యువతకు ఉద్యోగాలు లభించాలంటే సరియైన నైపుణ్యాలు కావాలి. ఈ నైపుణ్యాలు గ్రామాల్లో సహజంగా ఉండవు. వీటిని గ్రామ యువత నేర్చుకోవాలంటే అవకాశం, ధనం కావాలి. ప్రస్తుతం గ్రామాల్లో నైపుణ్య కేంద్రాల కొరత ఎంతగానో ఉంది. అంతే కాకుండా అన్ని సామాజిక వర్గాలకు ఒకేరకమైన అవకాశాలు, నైపుణ్యాలు నేర్చుకోవటానికి సమానంగా ఉండటం లేదు. ఒకవేళ ఉద్యోగం లభించినా అది వారి ఆశయాలకు తగ్గట్టు ఉండక పోవటం కూడా ప్రధానంగా జరుగుతోంది. గ్రామీణ యువత ప్రస్తుతం ఈ సమస్యల చక్రంలో అణిగిపోతున్నది. ప్రభుత్వ ప్రణాళికలు, సబ్సిడీలు, రుణాలు, ఉచితాలు వగైరాలు నిరుద్యోగ సమస్యను జటిలం చేస్తున్నాయి కాని తగ్గుముఖం పట్టడం లేదు. భవిష్యత్తులో అందరూ చదువుకుంటారు. సాంకేతికత, ఎక్కువ పెట్టుబడులు సామాన్య ఉద్యోగాలను క్రమేణా తగ్గిస్తూ వస్తున్నాయి. ఐ.ఎల్.ఓ. నివేదిక ప్రకారం ప్రతి సంవత్సరం 70-80 లక్షల యువత ఉద్యోగాలకు అర్హులు అవుతారు. ఇప్పుడు దేశంలో యువత మొత్తం ఉద్యోగార్థుల సంఖ్యలో 27 శాతం ఉంటారు. ఈ సంఖ్యలన్నీ యువతలో నిరుద్యోగ సమస్య అత్యధికంగా ఉందని సూచిస్తున్నాయి.

సమస్యను చర్చించటం ఒక ఎత్తయితే, పరిష్కారాలు వెతకటం మరోయెత్తు, అత్యవసరం కూడా. 'పల్లెసృజన' చేపట్టిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ల ఆధారిత గ్రామీణాభివృద్ధి పథకాలు గ్రామ స్థాయి సమస్య దిశగా వెళ్ళటమే కాకుండా, గ్రామ యువత, మహిళల నిరుద్యోగ సమస్య చాలా వరకు తక్కువ పెట్టుబడితో, బాహ్య సంస్థలపై తక్కువ ఆధార పడటంతో సులువు చేయగలదు. మనం దీనిపై కొంచెం చర్చిద్దాం. దానికి ముందు కొన్ని ఉదాహరణలు.....

హర్యానా రాష్ట్రంలోని 'దామ్లా' గ్రామానికి చెందిన 'ధరమ్‌వీర్' కొంచెం కుతూహలం ఎక్కువగా ఉన్న వ్యక్తి. ఆయనకున్న రెండు ఎకరాల మెట్ట పొలంలోని పంటలతో బ్రతుకు బీదరికంతో



సాగించేవాడు. ఎక్కువ సంపాదించాలనే ఆశతో ఢిల్లీకి వెళ్ళి అక్కడ సైకిలు రిక్షా నడిపించడం ప్రారంభించాడు. ఆయన చాలా ప్రసిద్ధమైన చాందినీ చౌక్ ప్రాంతంలో ఎక్కువగా తిరిగేవాడు. అక్కడ రోజూ అన్ని వస్తువులపై కోట్లలో వ్యాపారాలు జరుగుతుంటాయి. ధరమ్‌వీర్ ఈ వ్యాపారాలను సూక్ష్మంగా, నిశితంగా గమనించేవాడు. రెండు సంవత్సరాల తర్వాత అతనికి యాక్సిడెంట్ లో కాలు విరిగటంతో తప్పనిసరి పరిస్థితుల్లో తిరిగి తన ఊరు చేరుకున్నాడు. తన ఢిల్లీ అనుభవాలను నెమరు వేసుకుంటుంటే ఆయనకి అర్థమైంది ఏమిటంటే - రైతు కేవలం తను పండించిన పంటను మాత్రమే అమ్ముతున్నాడు. మిగతా అందరూ దానికి విలువను జోడించి రైతుకన్నా ఎక్కువ లాభాలు పొందుతున్నారు. అవి రైతుకు చేరటం లేదు. రైతు లేకపోతే మధ్యలో ఉన్నవాళ్ళు బ్రతకలేరు. ఈ దిశగా ఆలోచించి రైతుగా "తాను పండించింది యధాతథంగా అమ్మను, విలువ జోడించే అమ్ముతాను" అన్న నిర్ణయానికి వచ్చాడు ధరమ్‌వీర్. అప్పటికి కాలు బాగుపడింది, ధరమ్‌వీర్ తనకున్న పొలంలోని అర ఎకరంలో కలబంద (అలోవీర), తులసి లాంటి పంటలు వేసాడు. వాటికి విలువను పెంచే ఉద్దేశ్యంతో తానే ఒక యంత్రాన్ని తయారు చేసాడు. ఆ యంత్రం ద్వారా కలబంద లోని గుజ్జును వేరు చేసి దానితో నూనె తయారు చేస్తాడు. పొట్టుతో సబ్బులు, షాంపు, తల నూనె, క్రీం లాంటి 5-6 రకాల ఉత్పత్తులను తయారు చేస్తాడు. కేవలం అర ఎకరం కలబంద పంటతో ఒక సంవత్సరంలో 3.5 లక్షల రూపాయలను 2008 లోనే సంపాదించాడు. అదే కలబందను నేరుగా మార్కెట్‌లో అమ్మి ఉంటే అతనికి మహా అయితే 50 వేలు వచ్చేవి. అలాగే అదే యంత్రంతో టమోటా తో జ్యూస్‌లు, సాస్, గుజ్జు తయారు చేస్తాడు. క్యారెట్‌తో చిన్న చిన్న ముక్కలు తయారు చేయడం, క్రషింగ్, మిక్సింగ్, కటింగ్, ఆవిరి చేయడం, ఉడకబెట్టడం..... ఇవన్నీ సింగిల్ ఫేస్ కరెంట్‌తో పని చేసే ఈ యంత్రంతోనే చేసుకుంటాడు.

అలా కేవలం 3 సంవత్సరాల్లోనే తన ఊర్లోనే ధరమ్‌వీర్ స్థితిమంతుడు అయ్యాడు. కారు కొన్నాడు, పెద్ద ఇల్లు కట్టుకోవడమే కాకుండా, మరో 5 కుటుంబాలను తనతో పాటు ధనవంతులను చేశాడు. తనకు తాను ఎదగడమే కాకుండా, ఇతరులకు సహాయం చేసేందుకు సరియైన యంత్రాన్ని తయారు చేసినందుకు ఎన్.ఐ.ఎఫ్. వారి ద్వారా రాష్ట్రపతి పురస్కారం అందుకున్నాడు. ఇప్పుడు అతను ఈ యంత్రాలను వేల కొద్దీ తయారు చేసి, దేశ విదేశాల్లో అమ్ముతున్నాడు. (ఈ ఇన్నోవేషన్ వివరాలు 'పల్లెసృజన'ను సంప్రదిస్తే మీకు లభిస్తాయి).

అలాగే తెలంగాణ రాష్ట్రం లోని హనమకొండ జిల్లా, పర్కాల మండలం, రాజపేట గ్రామానికి చెందిన మహిపాల్ చారి, తన క్రియాశీలతతో రైతులకు కావల్సిన వీడర్‌లను తయారు చేసి గత 10 సంవత్సరాల్లో వేల సంఖ్యలో అమ్మాడు. తన గ్రామంలోనే 15 మందికి పైగా ఉద్యోగావకాశాన్ని కల్పించాడు. సంపదను మంచి జీతాలిచ్చి పంచుతున్నాడు.

గ్రామాల్లోని ఇలాంటి వ్యక్తులు తమంతట తామే ఆదాయాలు పెంచుకుంటున్నారు, ఇతరలకు అవకాశాలు కల్పిస్తున్నారు. పల్లెసృజన అనుభవంలో గ్రామాల్లో ఇలాంటి ఆదాయం పెంచుకునే విధానాలు వాడి, ఆర్థికంగా, సామాజికంగా, స్వయం శక్తితో పై స్థాయికి పెరిగిన వందలకొద్దీ గ్రామ ప్రజలతో పల్లెసృజనకు కలిసి పనిచేసే భాగ్యం కలిగింది. అందుకే ఈ విభిన్న పద్ధతిలో గ్రామ ఆదాయం పెంచితే, గ్రామాభివృద్ధి జరుగుతుందన్న విశ్వాసంతో పల్లెసృజన సమాజాన్ని, వ్యవస్థను నూతన రీతిలో గ్రామాలను చూడవలసిందిగా కోరుతున్నది.

ఊళ్లో పండే పంటలను చాలా వరకు చిన్న చిన్న పరికరాలు, యంత్రాలతో పదార్థాలు తయారు చేయడం స్థానికంగా ప్రతి పంచాయితీలు, గ్రామ సభలు ప్రారంభించాలి. వాటికి పెద్ద మార్కెట్ ఆ గ్రామ ప్రజలే. ఆ తరువాత చుట్టు ప్రక్కల గ్రామాల్లోని ప్రజలు. ఈ పదార్థాలకు మార్కెట్ 50 కి.మీ.కంటే ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి. గ్రామాభివృద్ధి - స్వయం సమృద్ధి రెండూ కవలలు. వీటిని సాధించడం అత్యవసరం. అందరం కలిసి కృషి చేద్దాం.

ఈ కోవలో వివరింగా చర్చించేందుకు పల్లెసృజన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఉత్సాహం, ఉత్సుకత ఉన్న వ్యక్తులు పల్లెసృజనను సంప్రదించ వచ్చును.

ఎండలు విపరీతంగా ఉంటున్నాయి. పంటలు, పనులు, ప్రజలు అంతా సలక్షణంగా, సుఖంగా, సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ....

భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

# రెండు బోర్లకు ఒకే పంపుసెట్
# పుల్లారెడ్డి అద్భుత సృజన




- పల్లె వీరరాఘవ రెడ్డి

గత సంవత్సరం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సరియైన వర్షాలు కురవక చాలా మంది రైతులు తమ పంటను నష్టపోయిన విషయం అందరికీ విదితమే. కనీసం ఎండా కాలం పంటనైనా పండించుకుని భుక్తి గడుపుదాము అనుకుంటే గతంలో వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి, పైగా ఈ వేసవిలో ప్రస్తుతం మార్చి – ఏప్రిల్ లోనే భరించరానంతగా ఎండలు మండి పోతున్నాయి. అందువల్ల ఈ వేసవి తాపానికి భూగర్భ జలాలు కూడా ఆవిరై, రైతుల బోర్లు ఎండిపోయి, నీరు లేక, పంటలు పండించుకునే దారి లేక విలవిల లాడుతున్నారు. కాస్త స్థోమత ఉన్న రైతులు మళ్ళీ కొత్త బోర్లు వేయించు కోవటంలో నిమగ్నమయ్యారు. ఎంత త్రవ్వినా నీరు పడక కొందరు రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. మరి కొందరు రైతుల బోర్లలో ఒకటి రెండు అంగుళాల నీరు మాత్రమే పడటంతో, వాటికి మోటార్లను బిగించుకుని, నీరు ఉన్నంత వరకు వాడుకోవటం తర్వాత మోటారు ఆఫ్ చేసుకుని, మళ్ళీ నీటి ఊట పెరిగిన తర్వాత మోటారు ఆన్ చేసుకుంటూ తమ పంటలను బ్రతికించుకోవటానికి నానా తిప్పలు పడుతున్నారు. కొందరు రైతులు రెండు, మూడు బోర్లు వేయించినా, అన్నింటిలో ఇదే పరిస్థితి ఉండటం వల్ల, అన్ని బోర్లకు మోటార్లను బిగించుకునే తాహతు లేక, ఏ బోరు అనుకూలంగా ఉంటే దానికే మోటారు బిగించుకుని తమ పని గడుగుకుంటున్నారు. ఇలా రెండు మూడు బోర్లు వేయించుకున్న రైతుల కోసం 2014 జనవరి–ఫిబ్రవరి 'పల్లెసృజన' సంచికలో ప్రచురించిన 'పందిరి పుల్లారెడ్డి' అనే రైతు ఇన్నోవేటర్ కనుగొన్న పరిష్కారం గురించి తెలుగు రైతాంగానికి తెలియజేయటం కోసం అదే వ్యాసాన్ని ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. రైతులు ఈ పద్ధతిని వినియోగించుకుని, లాభం పొందాలని ఆశిస్తోంది "పల్లెసృజన".

లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసినా సరిపడా నీరు పడక ఆర్థికంగా నష్టపోతున్న రైతు సోదరులకు తన అద్భుతమైన ఇన్నోవేషన్‌తో ఊరట కల్పించారు నల్గొండ జిల్లా, మునగాల మండలం, ముకుందాపురం గ్రామ రైతు 'పందిరి పుల్లారెడ్డి'.

భూగర్భ జలాలు తగ్గిపోయి అయోమయంలో పడ్డ రైతు వరుసగా బోర్లు వేసి నష్టపోవటంతో పాటు నీరు పడక విసిగి పోతున్నాడు. 57 సంవత్సరాల రైతు పుల్లారెడ్డి ఆలోచనలో మెదిలిన వినూత్న సృజన అద్భుతమైన ఫలితాన్ని అందించింది. ముకుందాపురం గ్రామానికి చెందిన పందిరి వెంకటరెడ్డి, శేషమ్మలకు నలుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్ళు. కుమారుల్లో మూడవ వాడు పుల్లారెడ్డి. ఈయనకు భార్య ఉమ, ఒక కూతురు అంబికా సోని ఉన్నారు. 10వ తరగతి వరకు చదివిన పుల్లారెడ్డి తనకున్న రెండెకరాల పొలంలో








వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ భూమి సాగుకోసం పదమూడేళ్ళక్రితం 20 వేల రూపాయలు వెచ్చించి బోరు వేసి, 35 వేల రూపాయలు ఖర్చు చేసి విద్యుత్ మోటారు ఏర్పాటు చేసుకున్నాడు. బోరులో సరిపడ నీరు లేకపోవటంతో తనకున్న రెండకరాలలో ఒక్క ఎకరానికి మాత్రమే సరిపడా నీరంది మరో ఎకరం పొలం ఎండిపోయింది. మరో 20 వేల రూపాయలు అప్పు చేసి గతంలో వేసిన బోరుకు 25 అడుగుల దూరంలో మరో బోరు వేసినా అందులో కూడా ఇంచున్నర నీరు మాత్రమే పడింది. రెండవ బోరుకు మోటారు అమర్చాలంటే మరో 30 వేలు అప్పు చేయాలి. దిక్కు తోచని స్థితిలో పుల్లారెడ్డికి ఓ ఆలోచన వచ్చింది.

చిన్నప్పుడు తోటి పిల్లలతో ఆడుకున్న బొప్పాయి, ఆముదం చెట్టు కొమ్మలతో గొట్టాలను తయారు చేసుకొని నీటితో సైఫన్ సిస్టం ఆటను గుర్తు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం 50 సంవత్సరాల వయసున్న వారికి తాము చిన్నప్పుడు ఆడుకున్న ఈ ఆట గుర్తుండే ఉంటుంది. మనం బొప్పాయి లేదా ఆముదం చెట్టు కొమ్మలను తీసుకుని, వాటి రెండు చివర్లను కత్తిరించి, ఒక పైపులా తయారు చేసుకుని, ఒక చెంబులో నీరు తీసుకుని, ఆ నీటిలో ఈ కొమ్మను ఉంచి, ఆ నీటిని ఒక్కసారి పీల్చి వదిలినట్లయితే ఇక ధారాపాతంగా నీరు వస్తునే ఉంటుంది. దీన్నే ప్రస్తుతం మెకానిక్‌లు తమ ట్రాక్టరు లేదా ఇతర వాహనాలకు ఇంధనం నింపటానికి ఉపయోగిస్తున్న విషయం అందరికీ తెలిసే ఉంటుంది.

ఈ విధానాన్ని ఈ బోర్లకు వినియోగిస్తే ఎలా ఉంటుంది అని ఆలోచించాడు. ఈ విధానం తప్పక విజయవంతం అవుతుందని ఆలోచించి వెంటనే ఆచరణలో పెట్టాడు. 5 వేల రూపాయలు వెచ్చించి 170 అడుగుల ఒకటిన్నర ఇంచుల హెచ్.డి.పి.ఇ పైపును కొని దాన్ని మొదటి బోరులోని సబ్‌మెర్సిబుల్ మోటారు పై అంచు వరకు రెండవ బోరులోకి చివర అడుగు వరకు చొప్పించి రెండు బోర్లను అనుసంధానం చేశాడు. ఆ తర్వాత మొదటి బావి వద్ద ఉన్న మోటర్ ఆన్ చేయగానే మొదటి బోరులోని నీటిని మోటార్ తోడివేస్తుంది దాదాపు అయిపో వస్తున్న సమయంలో మొదటి బావిలోని మోటారు నీటిని పీలుస్తుండటం వల్ల ఆ వత్తిడి రెండవ బావిలోని నీటికి అనుసంధానం చేసిన పైపు ద్వారా రెండవ బోరులోకి వచ్చి అక్కడి నీటిని మొదటి బావి లోకి గుంజుతుంది మోటారు రెండవ బావిలోని నీరు కూడా బైటకి నీరు రావటంతో తన ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ఈ విధానాన్ని తయారు చేస్తున్నపుడు తోటి గ్రామీణులు ఎంతోమంది తనను నిరుత్సాహ పరిచారు. గతంలో పుల్లారెడ్డి వరి







కత్తిరించే యంత్రం 'ప్యాడీ ర్యాపర్'ను కొనుగోలు చేసి అది సరిగా పనిచేయక నష్టపోయాడు. అంతటితో ఆగక తన సృజనాత్మక ఆలోచనతో ఆయస్కాంత శక్తి ద్వారా విద్యుత్ తయారు చేసి మోటార్‌ను ఆడించాలని ప్రయత్నించి దానికి కూడా కొంత డబ్బును వెచ్చించి నష్టపోవటం జరిగింది. ఇలా ఎన్నో ఆలోచనలతో డబ్బును వృధా చేయడంతో తోటి గ్రామస్తులు, భార్య ఉమ కూడా బోరు బావి విధానం కోసం మళ్ళీ డబ్బు ఖర్చు చేసి వృధా చేస్తారని నిరుత్సాహ పరిచారు. అయినా తన ఆలోచన తప్పక విజయవంతం అవుతుందన్న నమ్మకంతో సైఫన్ సిస్టం పూర్తి చేశాడు.

పుల్లారెడ్డి చేసిన సృజనాత్మక విధానం విజయవంతం కావటంలో తనను నిరుత్సాహ పరిచిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల రైతులు కూడా వచ్చి చూసి బోరు బావి రైతులకు ఎంతో ఊరటనిచ్చిన ఈ విధానాన్ని కనిపెట్టినందుకు అతన్ని ఎంతో అభినందించారు. సమీప గ్రామం తిమ్మారెడ్డి గూడెంరైతు రామ కృష్ణారెడ్డి (ఫోన్ 99485 12963), ఏకలాసిఖాన్ పేట గ్రామ రైతు రంగన్న (ఫోన్ 99891 49098), మునగాల గ్రామ రైతు బొబ్బిలి రామిరెడ్డి (ఫోన్ 96528 35283) లే కాక, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వందలాది మంది రైతులు వెంటనే పుల్లారెడ్డి సహకారంతో ఈ సైఫన్ విధానం ఏర్పాటు చేసుకొని పుష్కలమైన నీటి సౌకర్యంతో వ్యవసాయం చేసుకుంటున్నారు.

తాను ఇప్పటివరకు ఏర్పాటు చేయించిన ఈ పద్ధతిలో బోరు బావుల మధ్య దూరాన్ని 150 అడుగుల వరకు ఏర్పాటు చేశానని, వేసిన బోర్లన్నీ విజయవంతంగా నడుస్తున్నాయని అన్నాడు పుల్లారెడ్డి. ఆ తర్వాత ఈ ప్రయోగాన్ని రెండు బోర్లే కాదు మూడు బోర్లకు కూడా అనుసంధానం చేశాడు. అంటే ఒక రైతు తన పొలంలో రెండు లేదా మూడు బోర్లు వేయించుకున్నట్లయితే, అందులోని ప్రతి దాంట్లో ఒకటిన్నర లేదా రెండు అంగుళాల నీరు మాత్రమే ఉన్నట్లయితే, ప్రతి బోరుకు ఒక మోటారు బిగించుకోవాల్సిన అవసరం లేదు. మూడింటిని అతి స్వల్ప ఖర్చుతో అనుసంధానం చేసి, ఒకే మోటారు ద్వారా మూడు బోర్లలోని నీటిని పొలానికి పారించుకోవచ్చు. ఇలా చేయటం ద్వారా అదనపు మోటార్లు, అదనపు కరెంటు కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం రైతుకు ఉండదు.

పుల్లారెడ్డి తన వ్యవసాయంలో కూడా నూతన పోకడలకు ఎప్పుడూ అవలంభిస్తూనే వుంటాడు. కొత్తగా ఏదైనా వంగడం వచ్చిందంటే దాన్ని తాను ముందుగా ప్రయోగాత్మకంగా పండించి, తన పంటనుండి మంచి విత్తనాలను సేకరించి వాటిని తోటి రైతులకు అమ్మటం ద్వారా గ్రామంలోని రైతులకు విత్తన ఖర్చును తగ్గించటంతో పాటు తన వంగడాలను తోటి రైతులు వినియోగించుకోవటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

ప్రభుత్వం గాని, స్వచ్ఛంద సంస్థలు గాని తనకు మరింత ప్రోత్సాహం అందిస్తే వ్యవసాయం మరియు ఇతర రంగాలలో మరికొన్ని నూతన పద్ధతులను కనుగొనేందుకు కృషి చేస్తానని, రెండు బోర్లకు ఒక్క విద్యుత్ మోటారు ద్వారా పుష్కలంగా నీరు అందించే విధానం ఫలవంతం కావటం తనకెంతో ఆనందంగా ఉందని అంటున్నాడు పందిరి పుల్లారెడ్డి. ఒక సాధారణ రైతు పుల్లారెడ్డి కనుగొన్న ఈ విధానాన్ని ప్రస్తుతం బోర్లు ఉండి వాటిలోని నీటిని తోడుకోలేక సతమతమవుతున్న రైతులు ఈ విధానాన్ని వినియోగించుకుని ఆనందంగా తమ పంటలతో భూములను సస్యశ్యామలం చేసుకోవాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'.

ఈ సృజనాత్మక రైతు పందిరి పుల్లారెడ్డి చేసిన మరో గొప్ప విషయం ఏమిటంటే, తాను కనుగొన్న ఈ ఇన్నోవేషన్‌ను తనవద్దనే ఉంచుకుని దీని ద్వారా డబ్బు సంపాదించుకోవాలి అనుకోలేదు. "పల్లెసృజన" ద్వారా తన ఇన్నోవేషన్‌ను మదిలో దాచుకోకుండా, తోటి రైతులు బాగు పడితే చాలు, వారి దీవెనలే నాకు శ్రీరామ రక్ష అనుకుని తన ఇన్నోవేషన్‌ను బహిరంగంగా వెలువరించడం ఇతని గొప్పతనానికి నిదర్శనం.

వీరి సృజనాత్మకమైన ఆలోచన వల్ల ఎంతో మంది రైతాంగం నీటి కష్టాల నుంచి గట్టెక్కించినందుకు 'రైతునేస్తం' వారు ఇతని సేవలను గుర్తించి ఆదర్శ ఇన్నోవేటర్‌గా పురస్కారాన్ని అందించారు. సమైఖ్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నరసింహం చేతుల మీదుగా పురస్కారం అందుకున్నాడ తెలుగు రాష్ట్రాల్లోని ఎన్నో స్వచ్ఛంద సంస్థలు కూడా ఇతని కృషిని అభినందిస్తూ ఉచితరీతిని సత్కరంచడం జరిగింది.

కాబట్టి ఈ సంచికలో వేసిన పుల్లారెడ్డి రెండు బోర్లను ఒకటి చేసే విదంగా ముద్రించిన బొమ్మను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఈ విధానాన్ని కాస్త తెలివిగల ఏ రైతు అయినా తమంతట తామే తయారు చేసుకోవచ్చు. ఒకవేళ ఎక్కడైనా ఏదైనా సమస్య వచ్చినట్లయితే అందుకు తగిన సలహాను ఫోన్ ద్వారా అందించడానికి పుల్లారెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు. కాబట్టి రైతులు ఇతని సేవలను వినియోగించుకుని తమ అవసరాలను తీర్చుకోగలరు. తప్పనిసరి అవసరమైతే ఇన్నోవేటర్‌ను మీరు గ్రామానికి ఆహ్వానించవచ్చు.

**ఇన్నోవేటర్ చిరునామా: పందిరి పుల్లారెడ్డి,** ముకుందాపురం గ్రా., మునగాల మం., నల్గొండ జిల్లా. ఫోన్: 99632 39182.

## సన్నకారు రైతులకు ఊరటనిచ్చిన 'ఖాజా మొయినుద్దీన్'

# ఆటోకు అనుసంధానం చేసిన పంటల నూర్పిడి యంత్రం



- జమ్మలమడక శశిమోహన్

నూర్పిడి యంత్రలు మార్కెట్లో చాలానే దొరుకుతున్నాయి. వేర్వేరు పంటలకు వేర్వేరు యంత్రాలు, అనేక పంటలకు ఒకే యంత్రము ఇలా చాలానే ఉన్నాయి. ఇవన్నీ కూడా ట్రాక్టర్‌తో అనుసంధానం చేయటానికి వీలైనవే. ట్రాక్టరు – అనుసంధానము అంటే చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. పెద్ద రైతులు తప్పించి, చిన్న రైతులు, తక్కువ పెట్టుబడి పెట్ట గల వారికి అందుబాటులో ఉండే యంత్రాలు కావవి. అందుకని ఇలాంటి యంత్రాలు ఉన్నాయని తెలిసినా, పెట్టుబడి పెట్టుకోలేక చాలా మంది రైతులు తామే కూలీలను పెట్టుకొని, అధిక ఖర్చు చేసుకుంటూ తంటాలు పడుతున్నారు. ఈ సమస్యకి పరిష్కారం ఈ యంత్రాలకు అయ్యే ఖర్చు తగ్గించటమే. ట్రాక్టరుకయ్యే ఖర్చు మనం తగ్గించలేము. ట్రాక్టరునే మార్చేస్తే! – సరిగ్గా ఇదే ఆలోచన తెలంగాణ లోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మహమ్మద్ ఖాజా మొయుద్దీన్‌కు వచ్చింది. తనకున్న కారు, ట్రాక్టరు, జీపు, ఆటో మెకానిజం పరిజ్ఞానంతో ఆటోకు అనుసంధానం చేయటానికి వీలైన నూర్పిడి యంత్రాన్ని రూపొందించి, విజయవంతంగా ప్రదర్శించటమే కాక, నలుగురికీ అమ్మే స్థాయికి చేరుకున్నాడు. ఇక వివరాలలోకి వెళ్తే .....

మహబూబ్ నగర్ జిల్లాలో ఓ మోస్తరు పెద్ద పంచాయితీ అయిన 'చిన్న చింతకుంట' గ్రామంలో అబ్దుల్ ఖాదర్, యూసుఫ్ బేగం లు వ్యవసాయం చేసుకునేవారు. ఆదాయం సరిపోక బీడీ కార్మికులుగా కూడా పని చేసేవారు. వీరికి పదిమంది సంతానం. నలుగురు ఆడ పిల్లలు, ఆరుమంది మగపిల్లలు. అందరిలోకీ చిన్నవాడు 'మహమ్మద్ ఖాజా మొయిద్దీన్'. ఇతనికి చిన్నతనం నుంచి చదువు మీదకన్నా ఆటల మీద, తల్లిదండ్రులకి సహాయం చేద్దామన్న శ్రద్ధ ఎక్కువ. స్కూలుకు పంపించినా, అక్కడ ఉపాధ్యాయుల కళ్ళుగప్పి, ఇంటికో, పొలనికో వచ్చేసి తల్లిదండ్రులకు సహాయం చేసేవాడు. ఇది గమనించిన తల్లి బీడీలు ఎలా చుట్టాలో నేర్పించి, వాటి అమ్మకపు మెళకువలు కూడా నేర్పించింది. చురుకైన పిల్లవాడు కనుక ఇవి త్వరగానే నేర్చుకున్నాడు.

మొయిద్దీన్ అన్నలలో ఒకడు మహబూబ్‌నగర్‌లో ఒక డీజిల్ మెకానిక్ షాపులో పని నేర్చుకోవడానికి వెళ్ళేవాడు. పాఠశాలలకి వేసవి సెలవులు వచ్చినపుడు, తీరిక సమయాల్లో నువ్వూ వెళ్ళు అని మొయిద్దీన్ ను కూడా అన్నతో పంపించేది వాళ్ళ తల్లి. ఇతను అక్కడ డీజిల్ ఇంజన్ పనిచేసే తీరు, వాటికి సాధారణంగా వచ్చే రిపేర్లు, వాటిని ఎలా సరి చెయ్యాలనే వివరాలు నేర్చుకునేవాడు. ఆ తర్వాత ఇతను 7వ తరగతితోనే తన చదువును ఆపేశాడు. ఈ అన్న తమ్ములు పనిచేసే షాపు పక్కనే సత్యనారాయణ అనే ట్రాక్టర్లు, కార్లు, జీపులు రిపేరు చేసే ఒక వర్క్‌షాప్‌ను నడిపేవాడు. మొయిద్దీన్‌కు వీలున్నపుడల్లా పక్క వర్క్‌షాప్‌లో కూర్చుని ట్రాక్టరు, కార్లు, జీపుల రిపేర్లు కూడా నేర్చుకుంటూ వారు చెప్పే చిన్న చిన్న పనులు చేస్తూ ఉండేవాడు. ఈ విధంగా కొన్నేళ్ళకి సత్యనారాయణ వర్క్ షాప్‌లో ముఖ్యమైన పనివాడుగా మారిపోయాడు మొయిద్దీన్. ఇది జరగడానికి 8



సంవత్సరాలు పట్టింది. అంటే ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో మొయిద్దీన్ డీజిల్ ఇంజన్ల రిపేరుతో పాటు, ట్రాక్టరు, జీపు, కార్ల పనితీరు రిపేర్లు చేయటం కూడా నేర్చుకున్నాడు. తరువాత మహబూబ్ నగర్‌లో 'మహేంద్ర' సంస్థ వారు తమ ట్రాక్టర్ షోరూం తెరువగా, అధిక వేతనానికి అక్కడ చేరి దాదాపు రెండు సంవత్సరాలు పని చేశాడు.

మహేంద్ర లో రెండు సంవత్సరాల అనుభవం గడించిన తర్వాత తన తండ్రివద్ద నుండి 10 వేల రూపాయలు తీసుకొని దగ్గరలోని 'పరిగి' పట్టణంలో స్వంతంగా ఒక ట్రాక్టర్ మెకానిక్ షాపు ఏర్పాటు చేసుకున్నాడు. అంతా సవ్యంగానే జరుగుతుంది అనుకుంటున్న సమయం లో అప్పటి అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో 4 సంవత్సరాలు వర్షాభావం ఏర్పడటంతో పంటలు సరిగా పండక, ట్రాక్టరు వ్యాపారము, రిపేరు చేసే వర్క్‌షాపులు నష్టాల పాలయ్యాయి. ఆ సమయంలో నిరాశ చెందక, పక్కనే ఉన్న ఆటో రిపేరు షాపులో కూర్చుని ఆటో రిపేర్ల మెకానిజం కూడా పూర్తిగా ఆకళింపు చేసుకున్నాడు. ఇలా కొంత కాలం ట్రాక్టర్లు, కార్లు, జీపులు, ఆటోలు రిపేరు చేసుకుంటూ జీవనం సాగించాడు మొయినుద్దీన్. కుటుంబ వ్యవసాయ భూమిలో వ్యవసాయానికి సహాయం కూడా చేస్తూ ఉండేవాడు. ఈ విధంగా వ్యవసాయం చేస్తున్న సమయంలోనే చుట్టు ప్రక్కల రైతులు పండించిన పంటలను నూర్పిడి చేయటానికి అష్టకష్టాలు పడటం గమనించాడు. అందరూ చిన్నకారు రైతులే. ట్రాక్టరు ఖర్చు పెట్టుకోలేరు. నూర్పిడికి పనికి వచ్చే చిన్న యంత్రాలు లేవు. అధిక కూలీనిచ్చి, వివిధ సాంప్రదాయ పద్ధతుల్లో పంట నూర్పిడి చేసుకుంటూ ఉండేవారు. శ్రమ, ఖర్చుతో కూడుకున్న పని కావడంతో వారికది గిట్టుబాటు అయ్యేది కాదు.

## ఖాజా మొయినుద్దీన్ యంత్రం తో నూర్పిడి చేయగల ధాన్యాలు

ఖాజా మొయినుద్దీన్ తయారు చేసిన ఈ నూర్పిడి యంత్రం తో ఈ క్రింద వివరించిన 21 రకాల ధాన్యాలను నూర్పిడి చేసుకోవచ్చు. ధాన్యాన్ని బట్టి ఈ యంత్రంలో కేవలం జల్లెడను మార్చవలసి ఉంటుంది. అది కూడా ఎక్కువ శ్రమ, సమయం కేటాయించకుండా సులభంగా మార్చుకోవచ్చు.

**ఈ యంత్రంతో నూర్పిడి చేయగలిగే ధాన్యాలు:**

1. మొక్క జొన్నలు,
2. జొన్నలు,
3. రాగులు,
4. వేరుశనగ కాయలు
5. గోధుమలు,
6. ఆముదాలు,
7. సజ్జలు,
8. నువ్వులు,
9. కందులు,
10. శనగలు,
11. పెసలు,
12. మినుములు,
13. జీలకర్ర,
14. ఆవాలు,
15. ధనియాలు,
16. మిరియాలు,
17. సజ్జలు,
18. వాము,
19. ధాన్యము (వడ్లు),
20. గడ్డి విత్తనాలు,
21. సోయాబీన్.

వీటితో పాటు వేరుశనగ చెట్లను పొలం నుండి పీకిన వెంటనే నూర్పిడి కూడా చేసుకోవచ్చు.



తోటి రైతుల కష్టాలను దగ్గరనుంచి గమనించిన మొయినుద్దీన్ తనకు తెలిసిన పరిజ్ఞానంతో వీరి కష్టాలను ఏమైనా తీర్చగలనా అని తీవ్రంగా ఆలోచించాడు. అందుబాటులో ఉండే ట్రాక్టరు కు అనుసంధానం చేసే పరికరాలను గమనించాడు. బాగానే ఉన్నాయి అనిపించినా, 6 నుండి 7 లక్షల దాకా ఖర్చవుతుందని తెలుసుకున్నాడు. తక్కువ ఖర్చుతో వీరి సమస్య తీర్చటం ఎలా అని అన్వేషణ సాగించాడు. అప్పటికి కొద్ది కాలం క్రితమే అతనికి 'నస్రీన్ బేగం'తో వివాహం జరిగింది. ఆమె స్థానిక పాఠశాలలో హిందీ పండిట్‌గా పని చేసేది. ఆమే ఇతనికి ధైర్యం చెపుతూ నేను ఉద్యోగం చేస్తున్నాను కనుక, కొంత కాలం నీకు ఆదాయం లేకపోయినా ఫర్వాలేదు, నువ్వు నీ కళ సాకారం చేసుకునే ప్రయత్నం చెయ్యమని భుజం తట్టి ధైర్యం చెప్పింది.

తన కుటుంబం గురించి ఆలోచించ వలసిన అవసరం లేదు, పైగా ప్రోత్సాహం కూడా లభించింది కనుక ద్విగుణీకృత ఉత్సాహంతో తాను అనుకున్న తక్కువ ఖర్చుతో నూర్పిడి యంత్రం తయారు చేసే ప్రక్రియను ఉత్సాహంగా కొనసాగించాడు.

ట్రాక్టరు వద్దు అనుకున్నాడు కనుక ఒక సెకండ్ హ్యాండ్ ఆటో కొనుగోలు చేసి, తనకున్న పరిజ్ఞానంతో దాని హార్స్‌పవర్‌ను పెంచాడు. ఆటోలోని ఇంజన్ మాత్రమే ఉంచి, వెనక భాగమంతా (ప్రయాణీకులు కూర్చునే భాగం) తీసివేసి అక్కడ నూర్పిడికి పనికి వచ్చే యంత్ర భాగాలు ఏర్పాటు చేసే విధంగా మార్పు చేశాడు. యంత్రాన్ని నడిపి చూసి, ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తూ, ఇతర నిపుణుల, తోటి రైతుల సలహాలు తీసుకుంటూ ప్రస్తుతం కేవలం జల్లెడలను మారుస్తూ, 21 రకాల ధాన్యాలను నూర్పిడి చేయటానికి పనికి వచ్చే విధంగా తన యంత్రాన్ని తయారు చేశాడు. ఇదంతా ఒక్కరోజులో జరిగిన పని కాదు. అనేక సార్లు క్షేత్ర పరీక్షలు జరిపి, అనేక మార్పులు చేర్పులు చేసిన తర్వాత ఇప్పుడు సమర్థవంతంగా పనిచేసే యంత్రాన్ని రూపొందించాడు. ఇది పని చేసే తీరుతెన్నులను గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతన్ని సత్కరించటంతో పాటు, నాబార్డు వారు నగదు బహుమానం కూడా అందజేశారు.

ఈ యంత్రంలో ఆయన కన్వేయర్ సిష్టంను మార్చాడు. అదేవిధంగా అవసరానికి తగ్గట్టుగా ఆర్‌పిఎంను హెచ్చు తగ్గులు చేసే పద్ధతిని కూడా అమర్చాడు. 1400 నుండి 5000 వరకు ఆర్‌పిఎంను




మార్చుకునే సదుపాయం కల్పించాడు. యంత్రం సమర్థత పెంచేటందుకు ప్రత్యేకమైన నాజిల్‌ను కూడా రూపొందించాడు. సాధారణంగా ఆటోలు ఎక్కువ డీజిల్ తీసుకుని, తక్కువ సమర్థతతో పని చేస్తుంటాయి. కానీ, ఇతను చేసిన మార్పుల వలన తక్కువ డీజిల్‌తో ఎక్కువ సమర్థవంతంగా పని చేస్తుంది ఈ యంత్రం.

బయట మార్కెట్‌లో లభించే ఇటువంటి యంత్రాలు 5 నుండి 6 లక్షల వరకు ఖరీదు ఉంటాయి ఇందులో ట్రాక్టరు ఖరీదు అదనం. కానీ, మొయినుద్దీన్ తయారు చేసిన ఈ యంత్రం ఆటోతో సహా 4.5 లక్షలు అవుతుంది. అదే ఎవరైనా ఆటో తీసుకుని వస్తే ఒకటిన్నర లక్షల ఖర్చుతో నూర్పిడి యంత్రం తయారు చేసి ఇస్తాడు.

ఈ యంత్రం వాడటం వలన కూలీ ఖర్చులు చెప్పుకోతగ్గ స్థాయిలో తగ్గి, రైతుకు ఆర్థికంగా మేలు జరుగుతుంది. అదేవిధంగా ధాన్యం కుప్ప పోసి, నూర్పిడికి వేచి చూడకుండా, ఆ సమయంలో వర్షం పడితే దాని నాణ్యత తగ్గిపోతుందన్న భయం లేకుండా ఎప్పటిది అప్పుడే తక్కువ ఖర్చుతో నూర్పిడి చేసుకోవచ్చు. ఎప్పటికప్పుడు నూర్పిడి చేయయటం వలన ధాన్యం నాణ్యత కూడా పెరుగుతుంది. అంటే అనవసరంగా ఎండి, అందులోని తేమ శాతం తగ్గకుండా ధాన్యం నాణ్యంగా ఉంటుంది. సరియైన సమయంలో కోతలు జరపటం వల్ల నాణ్యమైన విత్తనాలు వస్తాయి, తదుపరి పంటకు సమయం కూడా కలిసి వస్తుంది. ఈ విధంగా విత్తనానికి రైతులు అధిక ధరను చెల్లించాల్సిన అవసరం లేక, ఖరీదు తగ్గటం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి నాణ్యమైన ధాన్యం లభిస్తుంది. క్రమేణా ఈ యంత్రం అధిక సంఖ్యలో వాడుకలోకి






వస్తే ఎంతోమంది రైతులకు ఉపశమనం కలుగుతుంది. విస్తృత స్థాయిలో దీని పనితీరుపై పరిశోధనలు జరగకపోయినా, తీసుకుని వాడుతున్న వారు మాత్రం ఇది చాలా సమర్థవంతంగ పని చేస్తోందని, దీనివలన మాకు సమయము, ఖర్చులు బాగానే కలిసొచ్చాయని చెబుతున్నారు. కావాలనుకున్న వారికి ఖాజామొయినుద్దీన్ ఈ యత్రాన్ని ఒక వారం రోజుల్లో తయారు చేసి ఇస్తాడు. పల్లెసృజన వ్యవస్థాపక అధ్యక్షులు బ్రిగేడియర్ గణేశంతో పాటు, హనీబీ నెట్వర్క్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ అనిల్ గుప్తా కూడా ఈ యంత్రాన్ని తయారు చేసినందుకు ఖాజామొయినుద్దీన్ ను ప్రశంసించారు.

తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి 'బూట్ స్ట్రాప్ అసిస్టెన్స్ గ్రాంట్' పేరున వ్యవసాయ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న ఆసక్తిగల స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వాలన్న లక్ష్యంతో 'నాబార్డ్' ద్వారా 2 లక్షల రూపాయల గ్రాంట్‌ను పొందటం ద్వారా ఈ పరికరాన్ని ఇంకా సులభతరంగా ఉండేలా తయారు చేశాడు ఖాజా మొయినుద్దీన్.

రైతుకి, ప్రజలకి, దేశానికి పనికి వచ్చే తక్కువ ఖర్చుతో పని చేసే ఈ నూర్పిడి యంత్రం రూపొదించడంలో మహమ్మద్ ఖాజా మొయిద్దీన్ ఇన్నోవేటర్‌గా తన పరిజ్ఞానాన్ని ఉపయోగించి సఫలీకృతుడు అయ్యాడు. దీనిని రైతు దాకా చేర్చడంలో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, సమాజం కూడా ముందుకు వచ్చి, ఈ యంత్రాలు అధిక మొత్తంలో ఉపయోగిస్తే రైతుకు మేలు. ఖాజా మొయినుద్దీన్ చేసిన ఈ యంత్రాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు, మార్కెటింగ్‌కు అవసరమైన చర్యలను 'పల్లెసృజన' చేపట్టింది. ●

**ఇన్నోవేటర్ మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, 94401 10307**



జాతీయ అవార్డు పొందిన

# గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి
రెడీ టు సేల్' ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## పెద్ద చెట్టు ప్రూనింగ్ చేసే యంత్రం

**సమస్య - పరిష్కారం:**

పండ్ల తోటలలో సాధారణంగా చెట్ల కొమ్మలను ప్రూనింగ్ చేయటం ద్వారా చెట్లు నియంత్రణ లేకుండా ఎత్తుకు పెరగకుండా, చెట్టు దట్టంగా వచ్చి కాపు ఎక్కువగా వచ్చి, ఫలాలు సులభంగా తెంచుకునే వుండటానికి అనువుగా వుంటుంది. సాధారణంగా ఈ పని గొడ్డలి, చాకు, రంపాలతో చేస్తూ వుంటారు. ఈవిధానం కష్టతరమైంది, ఎక్కువ కూలీలు అవసరమౌతారు, పైగా ప్రమాదంతో కూడుకున్నది. వీటితో సరియైన రూపం రాకపోవటవే కాక, ఎక్కువ సమయం కూడా తీసుకుంటుంది. చాలా ఎత్తున్న కొమ్మలను ప్రూనింగ్ చేయటానికి ప్రత్యేకమైన నిచ్చెనల సహాయం తీసుకోవాల్సి వుంటుంది. వీటన్నిటికి పరిష్కారంగా రాజస్థాన్‌కు చెందిన గుర్‌మేల్ సింగ్ ధోన్సీ అనే రైతు ఒక ఆటోమేటిక్ ఎలక్ట్రో మెకానికల్ ప్రూనింగ్ యంత్రాన్ని తయారు చేశాడు.

**పరికరం:**

ట్రాక్టరుకు అనుసంధానం చేసే ఈ పరికరం ఎంత పెద్ద చెట్టునైనా ప్రూనింగ్ చేయటానికి ఉపయోగ పడటమే కాక, ఎత్తయిన కొమ్మలను కూడా కత్తిరించ గలదు. హైడ్రాలిక్ సిస్టం వుండటం ద్వారా పైకి క్రిందకి వెళ్ళటం సులభమౌతుంది.

**సాంకేతిక వివరాలు :**

- కనీసం 40 హార్స్‌పవర్‌ల సామర్థ్యం గల ట్రాక్టరుకు అనుసంధానం
- హైడ్రాలిక్ సదుపాయం కలదు.
- 15 కిలోవాట్ల హైడ్రాలిక్ మోటారుతో పని చేస్తుంది.
- మోటారు స్పీడు 1000 ఆర్‌పియం.
- ఇంటర్మీడియట్ షాఫ్ట్, 2000 ఆర్‌పియం.
- సెంట్రల్ షాఫ్ట్ 3000 ఆర్‌పియం.
- బ్లేడ్లు 4,200 ఆర్‌పిఎం.

**ముఖ్యాంశాలు:**

- 20 అడుగుల ఎత్తయిన చెట్టును కూడా ప్రూనింగ్ చేయగలదు.
- 20 అడుగుల వెడల్పున్న రోడ్డుకు ఇరువైపుల వున్న చెట్లను ఒకేసారి ప్రూనింగ్ చేసుకోవచ్చు.
- పండ్ల తోటల్లో 200 చెట్లను కేవలం ఒక గంటలో పూర్తి చేయవచ్చు.
- ట్రాక్టరు కదలకుండా వుండి చుట్టూ 10 అడుగుల వ్యాసంలో తిరుగుతూ చెట్లను ప్రూనింగ్ చేసుకోవచ్చు.

**పురస్కారాలు:**

- 2012లో జరిగిన ఎన్ఐఎఫ్ వారి 6వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో బహుమతి పొందారు గుర్మెల్‌సింగ్ ధోన్సీ.










# పొలాన్ని చదును చేసి అదనపు మట్టిని టిప్పర్‌లో నింపే యంత్రం

**సమస్య - పరిష్కారం:**

చదునుగా లేని వ్యవసాయ భూములలో పంట వేయటం కష్టం. సాధారణంగా వర్షాలకు భూమి కోసుకు పోవటం ద్వారా పొలాల్లో ఎత్తు పల్లాలు ఏర్పడుతాయి. అటువంటి సందర్భాలలో ఎక్కువైన, ఎత్తుగా వున్న మట్టిని త్రవ్వి తీసి, పొలంలో తగ్గు వున్నచోట కానీ లేదా బయట వేయాల్సి వుంటుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పని. దీనికి చాలామంది కూలీలు, చాలా సమయం పడుతుంది. ఈ సమస్యకి పరిష్కారంగా పంజాబ్‌కు చెందిన 'కుల్దీప్ సింగ్ మరియు రేషమ్ సింగ్'లు వేరువేరుగా భూమిని త్రవ్వి టిప్పర్లోకి నేరుగా ఎత్తి పోసే యంత్రాలను రూపొందించారు. ఈ యంత్రాలతో పొలాలను చదును చేయటమే కాక, ఎక్కువగా వున్న మట్టిని టిప్పర్‌లోకి ఎత్తి తక్కువగా వున్నచోట వేయటం కాని, లేదా బయటకు తీసుకువెళ్ళి పడవేయటం కాని సులభంగా చేసుకోవచ్చు. రైతులకు ఎంతో సమయం, ఖర్చు ఆదా అవుతుంది.

**పరికరం:**

ఈ మట్టిని త్రవ్వి టిప్పర్‌లో నింపే పరికరం ట్రాక్టర్‌కు అనుసంధానం చేసుకోవాల్సి వుంటుంది. ఇది భూమిని త్రవ్వి కన్వేయర్ బెల్టు ద్వారా నేరుగా టిప్పర్‌లోకి పంపుతుంది. ఇందులో త్రవ్వే విభాగం కాకుండా రెండు కన్వేయర్ బెల్టులు వుంటాయి. మొదటిది మట్టిని పైకి ఎత్తటానికి, ఎత్తిన మట్టిని టిప్పర్‌లోకి వేసేది రెండోది. ఇది ఒకసారి 4 అంగుళాల లోతువరకు భూమిని త్రవ్వగలదు.



**సాంకేతిక వివరాలు:**

- రెండు నిమిషాలలో 11-6-2.25 అడుగుల సైజు టిప్పర్‌ను మట్టితో నింపగలదు.
- 50 హార్స్‌పవర్ శక్తిగల ట్రాక్టర్‌కు దీన్ని అనుసంధానం చేసుకోవాల్సి వుంటుంది.
- గంటకి 5 నుండి 6 లీటర్ల డీజిలు ఖర్చవుతుంది.
- ఒకేసారి 4 అడుగుల వెడల్పులో, 4 అంగుళాల లోతు భూమిని త్రవ్వి తీసి 8.5 అడుగుల ఎత్తు నుండి టిప్పర్‌లోకి పడేయ గలదు.

**ముఖ్యాంశాలు:**

- కాలువలు త్రవ్వటానికి, రోడ్లు వేయటానికి, ఇళ్ళు కట్టడానికి ఎంతో అనువైన యంత్రం.
- సరాసరిన రోజుకి 150 టిప్పర్‌ల మట్టిని త్రవ్వి తీయగలదు.

**పురస్కారాలు:**

- 2013లో జరిగిన ఎన్ఐఎఫ్ వారి 7వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో బహుమతిని ఇన్నోవేటర్లు సంయుక్తంగా పొందారు. ●

**కావాలనుకున్నవారు సంప్రదించండి: 96528 01700 (సుభాష్ చందర్)**

## NIF లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఎన్నో యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై వెబ్‌సైట్ లో నిక్షిప్తం చేసింది. ఈ జ్ఞానమంతా www.nifindia.org వెబ్‌సైట్ లో చూడవచ్చు. అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞానం కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే **NIF టోల్‌ఫ్రీ నెంబర్: 1800 233 5555** కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది. అలా సంప్రదించలేని వారు 'పల్లెసృజన'ను సంప్రదించినా మీకు కావలసిన వివరాలు లభిస్తాయి. కావున మీ సమస్యలను గ్రామీణ సృజనలతో పరిష్కరించుకోవచ్చు.

**-ఎడిటర్**

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

National Innovation Foundation-India

# జాతీయ 14 వ ద్వైవార్షిక పోటీలు

**పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు**



## ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

ఉత్తమమైన వాటిగా గుర్తించ బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ** రెండవ **బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను** వివిధ **వర్గాలలో ఇవ్వబడును. జీవిత కాలపు** సాఫల్యత పురస్కారం క్రింద రూ. **7,50,000లు** గొప్ప ఇన్నోవేటర్‌కు **లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా** ఏర్పరచుకొన్న **వారికి ఇవ్వబడును.** అంతే కాదు ప్రోత్సాహక **బహుమతి** క్రింది రూ. **10,000లను** వివిధ **వర్గాలలో** ఎన్నుకోబడిన **ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.**

ఇవే కాక పునాది స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెతికి వెలికి తీయటానికి దోహదపడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పునాది స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా జర్నలిస్టులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2025** లోగా మాకు చేరేలా పంపండి.

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 14వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయమూ లేకుండా రూపొందించిన పునాది స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృతుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మురికి వాడల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపకరణాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సలహాలు తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

## దరఖాస్తు దారులకు గమనిక

**వ్యక్తిగతంగా కానీ, సమూహంగా కానీ ఎన్ని ఐడియాలనైనా వ్రాసి పంపవచ్చు.**

**మీ ఐడియా/ ఇన్నోవేషన్/ సాంప్రదాయ జ్ఞానానికి సంబంధించిన సాంకేతిక వివరాలు, ఫొటోలు, వీడియోలు ఏవి వున్నా పంపాలి.**

**దరఖాస్తుదారుడు తన విద్యార్హతలు, మీ వృత్తి వివరాలను తెలియజేయాలి.**

**మీ గుర్తింపు కార్డు (ఆధార్/ ఓటర్ కార్డు/ ప్రభుత్వం నుండి పొందిన ఏదైనా) కాపీని తప్పనిసరిగా జత చేయాలి.**

**మీ పూర్తి పోస్టల్ చిరునామా తప్పనిసరిగా పంపాలి.**

## దరఖాస్తు చేయుటకు చివరి తేది 31 మార్చి, 2025

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation,**
**C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.**
**Phone: (02764) 350001/ 02/ 03/ 04/ 05/ 06 Email: campaign@nifindia.org, Website: www.nif.org.in**

**సూచన :** వృత్తిపరమైన అనుభవం కలవారు లేదా వృత్తి కళాశాలలో చదువుకొనే విద్యార్థులు ఎన్.ఐ.ఎఫ్. నుండి ఏవిధమైన ఆర్థిక సహాయానికి కాని, పురస్కారాలకు కానీ అర్హులు కారని గమనించవలెను. అయినప్పటికీ అటువంటి వారు గ్రామస్థాయి ఇన్నోవేషన్లకి మెరుగు దిద్దినట్లయితే ఎన్.ఐ.ఎఫ్. వారిని గుర్తిస్తుంది. అర్హత వివరాలు, ఇతర మార్గదర్శకాలకై https://nif.org.in/announcement/biennial_competition సంప్రదించండి. లేదా **'పల్లెసృజన'** కార్యాలయాన్ని **(ఫోన్ : 040–40253096)** సంప్రదించండి.

# 'పునాది స్థాయి ఇన్నోవేషన్ల'తో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి



- వీరరాఘవ రెడ్డి

గ్రామల్లో యువతీ యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల రీత్యా ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే మన దేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి చదువులకు వెళ్తున్న యువత కేవలం 23 శాతం. అంటే 77 శాతం యువత ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ఎంతోమంది ఉపాధి కోసం ఎదురు చూపులు చూస్తున్న సంగతి అందరికీ విదితమే. తమ చదువుకు తగిన ఉపాధి లభించటం లేదని కొందరు, ఏదైనా ఉద్యోగం సాధిద్దామంటే తగినంత చదువు చదవలేక పోయామే అని కొందరు, ఏదైనా వ్యాపారం చేసుకుందామంటే బ్యాంకులు ఎలాంటి తనఖా లేకుండా తమకు రుణం ఇవ్వటం లేదని కొందరు..... ఇలా ఎన్నో రకాలుగా ఆలోచిస్తూ, ఏమి చెయ్యాలో తెలీక నిస్సహాయంగా గ్రామ యువత కాలం గడుపుతున్నారు.

ఇలాంటి యువత కొరకు తమ గ్రామంలోనే వుండి, తాము తల్లిదండ్రులపైన ఆధార పడకుండా తమ ఖర్చులకు అవసరమైన ధనాన్ని తామే సంపాదించుకోవటంతో పాటు తామే కుటుంబానికి కాస్త చేదోడుగా తయారవుతూ, తమను తిట్టిన నోళ్ళే పొగిడేలా తయారు కావడానికి అవసరమైన ఎన్నో పునాది స్థాయి ఇన్నోవేషన్లను 'పల్లెసృజన' వెలుగులోకి తెచ్చింది. ఏ పని చేస్తున్నామన్నది ముఖ్యం కాదు, తాము చేస్తున్న పని ఎంత మందికి ఉపయోగ పడుతున్నది, దానివల్ల తాము ఎంత సంపాదిస్తున్నాము, గతంకన్నా ఇప్పుడు మనపైన ఎంత గౌరవం పెరిగింది అన్నది ఆలోచిస్తే చాలు మీ భవిష్యత్తును మీరే తీర్చి దిద్దుకున్నవారు అవుతారు. ఈ పరంపరలో 2021 జులై–ఆగస్టు సంచిక నుండి యువత ఉపాధి కొరకు వెలుగులోకి వచ్చిన ఇన్నోవేషన్లను గురించి తెలియజేస్తోంది 'పల్లెసృజన'.

## చిన్న, సన్నకారు రైతులకు ఆపద్బాంధవులు కావటంతో పాటు
## పవర్ వీడర్‌లతో గ్రామీణ యువతకు ఉపాధి

మన భారతదేశ వ్యవసాయ రంగంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులే అని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ఏ గ్రామంలోనైనా సరే పెద్ద పెద్ద కమతాలు వున్న రైతులు 10 మంది ఉంటే కొన్ని గుంటలు (సెంట్లు) నుండి 5 ఎకరాల లోపు రైతులు 90 మంది ఉంటారు అన్న విషయం ప్రతి గ్రామీణ యువకుడికీ తెలుసు. పెద్ద రైతులు ట్రాక్టర్లతో వ్యవసాయం చేసుకుని తమ అవసరాలు తీర్చుకుంటూ ఉంటారు. గ్రామాల్లో కొందరు యువకులు ట్రాక్టర్లను కొనుగోలు చేసుకొని మిగతా రైతులకు కిరాయికి పనులు చేస్తూ ఉంటారు. మరి చిన్న రైతులు... అంటే కొన్ని గుంటల పొలం నుండి ఎకరా, అర ఎకరం పొలం వున్న వారి పరిస్థితి చాలా దయనీయం. వీరి పొలాలకు ట్రాక్టర్లు కిరాయికి రావు, ఊర్లో ఎద్దులతో తమ వ్యవసాయం చేసుకుంటూ, కిరాయికి కూడా పని చేసే ఎద్దుల యజమానులు కూడా వీరి పొలాలకు రారు.

పంటలు వేసిన తర్వాత ఏ పంటకైనా అంతర సేద్యం తప్పనిసరి. లేకుంటే కలుపు పెరిగి పోతుంది, పంట కూడా సరిగా ఎదుగుదల ఉండదు. అంతర సేద్యాలు ట్రాక్టర్లతో చెయ్యటానికి చాలా పంటలలో అవకాశం ఉండదు. కేవలం ఎద్దులతోనే అంతర సేద్యాలు చేసుకోవాలి. ఉన్న కొద్దిపాటి ఎద్దుల జతలు ఊర్లోని అందరు రైతుల పంటలలో అంతర సేద్యం చేయటం కుదరదు.

మరి వీరి పరిస్థితి ఎలా? వీరి సేద్యం కూడా జరగాలి కదా! అందుకోసమే ఈ సమస్యల నుండి బయట పడాలని రైతులు తయారు



మహిపాల్ వీడర్


అశోక్ వీడర్ మరియు పరికరాలు

చేసిన చిన్న వీడర్లను, తయారు చేసిన వారిని వెలుగు లోకి తెచ్చి వారి చేతనే రైతులు అందరికీ అందుబాటులోకి వచ్చేలా వారి గ్రామాల్లోనే తయారు చేయించేందుకు కృషి చేసింది 'పల్లెసృజన'.

వర్షా కాలంలో చిన్నపాటి వర్షాలకు కూడా నదులు ఉప్పొంగి ప్రవహించటం ఇటీవల మనం గమనిస్తున్నాం. ఇందుకు కారణాన్ని ఒక సృజనాత్మక రైతు ఇచ్చిన విశ్లేషణ సబబుగానే అనిపిస్తోంది. అతను చెప్పిందేమిటంటే, ప్రస్తుతం వ్యవసాయం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ పెద్ద పెద్ద యంత్రాలను ఉపయోగించటం ద్వారా భూమిపైన భారం పెరిగి ఎక్కువ వత్తిడికి లోనై పోతోంది. అందువల్ల వర్షం పడినప్పుడు భూమి నీటిని పూర్తిగా తనలో నిలువ చేసుకోలేక పోవటం వల్ల , పడిన వర్షపు నీరు చాలా తక్కువ మాత్రమే సేకరించి, మిగతా నీరు వృధాగా పారిపోవటం జరుగుతుంది. అందువల్లనే భూమిపై పడ్డ వర్షం ఎక్కువగా నదులలోకి ప్రవహించటం వల్ల ఇలా జరుగుతుంది అని వివరించాడు. ఈ సమస్యను రైతులు కొంత వరకు పరిష్కరించాలి అనుకుంటే చాలా తక్కువ మోతాదులో పెద్ద పెద్ద యంత్రాలను వినియోగించి, చేతితో నడిపే వీడర్ల లాంటి చిన్న చిన్న యంత్రాలను వినియోగించటం ద్వారా కొంత వరకు ఈ సమస్యను అరికట్టవచ్చు.

ఈ వీడర్లను ముందుగా ఇన్నోవేటర్లు తయారు చేసింది కేవలం అంతర సేద్యాలు, కలుపు నివారణకు అనుకున్నారు. కానీ, దాన్ని వినియోగించిన మరి కొందరు సృజనాత్మక రైతులు వాటితో ఎన్నెన్నో రకాల పనులు చేసుకుని అద్భుతంగా తమ సమస్యలను పరిష్కరించు కుంటున్నారు. మచ్చుకు కొన్ని రకాల పనులను ఈ వీడర్లతో చేసే వాటిని గురించి తెలుసుకుందాం... 1. పంటలలో అంతర సేద్యం, 2. పురుగు మందు పిచికారి, 3. విత్తనాలు వేయడం, 4. ఎరువులు వేయటం, 5. పంటలకు నీరు అందించేందుకు పంపుసెట్‌గా వినియోగించటం, 6.


షణ్ముఖరావు చేసిన కూర్చొని పని చేసే వీడర్


వెంకటయ్య వీడర్

దానికే ట్రాలీని ఏర్పాటు చేసుకుని ఎద్దుల బండిలా పని చేయించటం, 7. బోదెలు చేయటం, 8. మార్కెట్‌కు కూరగాయలు రవాణా, పొలాలకు కూలీలను, ఎరువులను రవాణా చేయటం, 9. వరి, కొర్ర లాంటి పంటల కోతను చెయ్యటం, 10. భూమి దున్నుకోవటం.... ఇంకా ఎన్నెన్నో రకాల వ్యవసాయ పనులు సృజనాత్మకంగా చేసుకుంటున్నారు. కాబట్టి గ్రామాల్లో కొందరు యువకులు ఒక జట్టుగా ఏర్పడి, ఇలాంటి వీడర్లను తీసుకుని, వాటికి ఆయా గ్రామాల్లో అవసరమైన అదనపు పనిముట్లను ఏర్పాటు చేసుకుని, చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్నా పైన తెలిపిన సమస్యలను పరిష్కరించటం ద్వారా వారికి మీరు ఆపద్బాంధవులు కావచ్చు, అలాగే స్వచ్ఛమైన ఆదాయం పొందటం ద్వారా మీరు ఉపాధి పొందవచ్చు.

'పల్లెసృజన' ఇన్నోవేటర్లు ఎంతో మంది తమకు తోచిన విధంగా అంతర సేద్యాలు చేసే వీడర్లను తయారు చేశారు. వాటిలో కొన్నింటిని మీకు ఇక్కడ పరిచయం చేస్తున్నాము....

**మహిపాల్ వీడర్ :** మన 'పల్లెసృజన' ఇన్నోవేటర్లలో మొట్టమొదట వీడర్‌ను తయారు చేసిన వాడు మహిపాల్ చారి. ఇతని వీడర్లు ఇప్పటికే వేలాది మంది రైతులు వినియోగిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర రాష్ట్రాలకు కూడా దీన్ని ఎగుమతి చేస్తున్నాడు. దీనితో పాటు 5 కొయ్యల గొర్రు, రెండు గుంటక పలుగులు ఇస్తారు. కఠినమైన సేద్యాలను కూడా అవలీలగా చేయగల శక్తివంతమైన వీడర్ మహిపాల్ వీడర్. రైతుకు అవసరమైన విధంగా 4 నుండి 10 హార్స్‌పవర్‌ల సామర్థ్యం గల వీడర్లను ఇతను తయారు చేస్తున్నాడు. తన గ్రామం వరంగల్ జిల్లా పర్కాల్ లోనే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని, అధిక మొత్తంలో వీడర్లను తయారు చేసి రైతులకు అందించటంతో పాటు, తన గ్రామంలోని యువతకు ఉద్యోగ అవకాశం కూడా కల్పించిన ఆదర్శ ఇన్నోవేటర్ మహిపాల్ చారి.

**అశోక్ వీడర్:** అశోక్ దాదాపు వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల పరికరాలతో తన వీడర్‌ను అందిస్తున్నాడు. ఈ వీడర్‌తో అంతర సేద్యాలు చేసే గొర్రు, రెండు రకాల గుంటక పలుగులు, మట్టిని మెత్తగా చేసేందుకు రొటోవేటర్, విత్తనాలు వేయటానికి, ఎరువులు వేయటానికి అవసరమైన జడిగము, బోదెలు చేసుకోవటానికి అవసరమైన పరికరం, పురుగు మందులు పిచికారి చేయటానికి స్ప్రేయర్, పొలానికి ఇంటికి అవసరమైన సరుకుల రవాణా కొరకు 6–8 క్వింటాళ్ళ బరువు మోయగల ట్రాలీతో పాటు అవసరమైతే పొలానికి నీరు తోడటానికి అవసరమైన పంపును అమర్చి ఇస్తాడు. దీనికి రెండు ఇనుప చక్రాలతో పాటు, రెండు టైర్లు కూడా ఇస్తాడు. వీటిని అమర్చడం వీడదీయటం చాలా సులువు. పొలానికి వెళ్ళేటపుడు, వచ్చేటపుడు టైర్లు, ట్రాలీ అమర్చుకొని హాయిగా కూర్చొని నడుపుకుంటూ వెళ్ళవచ్చు. పొలానికి



వెళ్ళిన తర్వాత ఇనుప చక్రాలు తగిలించుకుని సేద్యం పనులు చేసుకోవచ్చు. అదనపు ఖర్చు చేయగలిగితే వరి మాగాణిలో కూడా కలుపు తీయటానికి అనువైన చక్రాలను సమకూర్చబడతాయి. చూడముచ్చట అయిన ఈ వీడర్‌తో గ్రామంలో మీరు ఏ రైతుకు ఏ అవసరం వచ్చినా సరే మీరు దీనితో తీర్చవచ్చు.

**వెంకటేశ్వరాచారి వీడర్:** ఏక చక్రం కలిగిన ఈ వీడర్ తక్కువ వెడల్పు వున్న జొన్న, వేరుశనగ లాంటి పంటలలో అంతర సేద్యాలతో పాటు, ఎక్కువ వెడల్పు వున్న ప్రత్తి, మిరప, కంది లాంటి పంటలలో కూడా అంతర సేద్యాలు చేసుకోవచ్చు. దీనితో పాటు ఎరువులు, విత్తనం వేసుకోవటానికి కూడా ఏర్పాటు చేయబడి వుంటుంది. దీనితో కూడా పురుగు మందులు పిచికారి చేసుకోవచ్చు. 5 హార్స్ పవర్‌ల డీజిల్ ఇంజన్‌తో ఇది పనిచేస్తుంది.

**వెంకటయ్య వీడర్:** ఈ వీడర్ కూడా ఒకటే చక్రం కలిగి వుంటుంది. పెట్రోల్ ఇంజన్ కావటం వల్ల చాలా తక్కువ బరువు కలిగి వుంటుంది. వేరుశనగ లాంటి పంటలలో సునాయాసంగా మహిళలు కూడా ఎటువంటి అలుపు లేకుండా అంతర సేద్యాలు చేసుకోవచ్చు. 10 అంగుళాల వెడల్పు గల జొన్న, వేరుశనగ లాంటి పంటలలో 3 నుండి 6 సాళ్ళ వరకు ఒకేసారి కలుపు నివారణ, అంతర సేద్యాలు చేసుకోవచ్చు. ప్రత్తి, మిరప లాంటి పంటలలో కూడా అంతర సేద్యాలకు అనువుగా గొర్రు, గుంటక పలుగులను మార్చుకుని చేసుకోవచ్చు.

**షణ్ముఖరావు వీడర్:** ఈ వీడర్‌ను నడుచుకుంటూ కాకుండా, కూర్చొనే పొలంలో పని చేసుకునేందుకు వీలుగా తయారు చేశాడు షణ్ముఖరావు. ఈ వీడర్‌తో కూడా పంట పొలాల్లో అన్ని రకాల సేద్యపు పనులను అలుపు లేకుండా కూర్చొనే పని చేసుకోవచ్చు.

గ్రామీణ యువత మీ ఆర్థిక స్థోమత, మీ గ్రామ అవసరాన్ని బట్టి మీకు అనువైన వీడర్లను, అవసరమైన అదనపు పరికరాలను ఏర్పాటు చేసుకుని మీ గ్రామంలోనే రైతులకు ఆపద్బాంధవులుగా మెలుగుతూ, వారికి తక్కువ ఖర్చులో పంటలు పండించుకునేలా చేయటంతో పాటు, మీరు కూడా మంచి ఉపాధి పొందవచ్చు. ●

**ఈ వీడర్ల కొరకు సంప్రదించండి : వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 81257 99904; సుభాష్ చందర్, ఫోన్ : 9652 801700**

## అందరూ తమ పెరట్లో అందుబాటులో ఉంచుకోవాల్సిన ఔషధ మొక్కలు

**- కొమెర జాజి**

మనకు తరచుగా వచ్చే చిన్న చిన్న రోగాలకి మనమే స్వంతంగా వైద్యం చేసుకోగలం. అందుకు మనం చేయాల్సిన పని మన నిత్య చిరు అనారోగ్య సమస్యలకు మనమే పరిష్కారం చూసుకోవాలి. మనం మన పెరట్లో ఈ క్రింది వివరించిన ఔషధ మొక్కలను పెంచుకో గలిగితే దాదాపు డాక్టరు వద్దకు వెళ్ళి ఖర్చు చేసుకోవాల్సిన అవసరం లేకుండా, ఒక పూట నుండి ఒకటి రెండు రోజుల్లో ఆ ఋగ్మత నయమయ్యేలా చేసుకునే ఔషధ మొక్కలను గురించి ఇక్కడ వివరిస్తున్నాను. వీటిలో గ్రామాల్లో నివసించే వారికి చాలా వరకు తమ చుట్టుపట్ల లభించే మొక్కలే. పట్టణాల్లో నివసించే వారు మాత్రమే వీటన్నిటిని పెంచుకోవాల్సిన అవసరముంటుంది. ఈ మొక్కలను గురించిన వివరాలు ....

**పెరట్లో పెంచుకోవాల్సిన ఔషధ మొక్కలు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. తులసి, | 7. కసివింద, | 13. కుప్పింట, | 19. తుంగ గడ్డలు, | 24. పెన్నేరు గడ్డ, | 30. తుమ్మి, |
| 2. కలబంద, | 8. వాకుడు, | 14. తంగేడు, | 20. పిచ్చి కుసుమ, | 25. పుదీనా, | 31. బొప్పాయి, |
| 3. నేల ఉసిరి, | 9. జిల్లేడు, | 15. ఉమ్మెత్త, | 21. రెడ్డివారి నానుపాలు, | 26. ప్రత్తి చెట్టు, | 32. ఆముదపు చెట్టు. |
| 4. నేల వేము, | 10. గుంట గరగడ, | 16. అత్తిపత్తి, | | 27. వజ, | |
| 5. నేల తంగేడు, | 11. వెంపలి, | 17. బోడతరం, | 22. గరిక, | 28. సబ్జా, | |
| 6. ఉత్తరేణి, | 12. కామంచి, | 18. నేలతాడి, | 23. సరస్వతి, | 29. తగరస, | |

ఈ 32 మొక్కలు గురించి మనం తెలుసుకుని అందుబాటులో ఉంచుకుంటే చాలు. మన శరీరానికి వచ్చే చాలా రకాల జబ్బులకు ఔషధాలు మన పెరట్లో ఉన్నట్లే. ఇందులో వివరించిన మొక్కలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అందుకే మనం ప్రకృతి తల్లిని కాపాడుకోవాలి.

**ఈ మొక్కలు, వాటి ఔషధ గుణాలను గురించి, అవి ఏయే రోగాలకు పని చేస్తాయి, వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అన్న విషయాలతో కూడిన సవివరమైన వ్యాసాలను వచ్చే సంచిక నుండి ధారావాహికంగా ప్రచురిస్తాము. వాటిని పాఠకులందరూ శ్రద్ధగా చదువుకుని తమకు వచ్చే చిన్న చిన్న రుగ్మతలకు అనవసరంగా భయపడకుండా, మీ ఇంటి వైద్యంతోనే చక్కదిద్దుకుని, డాక్టరు వద్దకు వెళ్ళి అనవసరపు ఖర్చులు, వాటివల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్‌లు రాకుండా చూసుకోవాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'. - ఎడిటర్**

# మార్చి - ఏప్రిల్ 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాల చిత్రాలు









పల్లెసృజన కార్యాలయంలో ఇటీవల జరిగిన 'రైతుల ఇన్నోవేషన్ల సదస్సు'కు రైతులు హాజరు అయ్యారు. హాజరైన రైతులు, వ్యవసాయంలో వారి వారి అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు.



ఫిబ్రవరి 29, 2024 నాడు ఐ.పి.ఇ. ఆధ్వర్యంలో కొందరు శాస్త్రవేత్తలు 'పల్లెసృజన' కార్యాలయాన్ని సందర్శించి, పునాది స్థాయి ఇన్నోవేషన్లను గురించి విపులంగా తెలుసుకోవటం జరిగింది.












మార్చి, 2024లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ 'సిబిఐటి, ఎసిఐసి' ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో "ఇన్నోవేషన్ల యాత్ర" నిర్వహించినప్పటి చిత్రాలు. 'పల్లెసృజన' ఇన్నోవేటర్లు ఇందులో పాల్గొనడ యాత్రకు అర్థాన్నిచ్చింది.




10వ తరగతి వరకు కూడా చదువుకోని మన ఇన్నోవేటర్ 'దామెర్ల బాబూరావు" రైతుల కోసం చేసిన ఇన్నోవేషన్లను మెచ్చి అతనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 'ఆచర్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం' వారు 'గ్రాడ్యుయేట్' పట్టాను అందించారు.



28 మార్చి, 2024న ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారిని కలిసి "గ్రామాల స్వయం సమృద్ధి అసాధ్యం కాదు సుసాధ్యమే" అన్న 'పల్లెసృజన' సంక్షిప్త నివేదికను అందించినప్పటి చిత్రం. 'చాలా మంచి కార్యక్రమం గ్రామాల పైన ఇచ్చారు. ఎన్నికల తర్వాత తప్పక చర్చించి ఒక మంచి పని ప్రారంభిద్దాం' అన్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి.

3 ఏప్రిల్ , 2024న అనంతపురం జిల్లా రైతులు 'పల్లెసృజన' ఆధ్వర్యంలో తాము ఈ యేడాది నుండి తలపెట్టాలనుకున్న 'సివిఆర్ మట్టి వ్యవసాయం' గురించిన మెళకువలు తెలుసుకునేందుకు మన ఇన్నోవేటర్ చింతల వెంకట్ రెడ్డి గారిని కలిసినప్పటి చిత్రం



# 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు



## లైఫ్ (LiFE)
### పర్యావరణ రక్షణకై జీవన విధానం (Lifestyle for Environment)

పర్యావరణంపై మానవుల ప్రభావం తగ్గించడానికై అంతర్జాతీయంగా వివిధ స్థాయిలలో అనేక సంస్థలు, కూటములు పని చేస్తున్నాయి. తమతమ పరిధులలో పని చేసే ఈ వ్యవస్థలు వాతావరణ పాలనకి శాస్త్రీయ, ఆర్థిక, రాజకీయ రూపాలలో సహాయం అందిస్తాయి. ఈ నియంత్రణ వ్యవస్థల ఏర్పాటుకి, ఖర్చు చేసిన వనరులకి, శ్రమకి తగ్గ ఫలితాలు అందటం లేదు. కారణం తీసుకున్న నిర్ణయాలు, కల్పించుకున్న ఒప్పందాలు సరియైన పద్ధతిలో అమలు కావటం లేదు.

(గత సంచిక తరువాయి)

❀ 'సుమంగళం' (ప్రపంచ శ్రేయస్సు) సుస్థిర చక్రానికి విశ్వసూత్రం. ఇందులో వ్యక్తులకు, సమాజాలకు ఆచరణ యోగ్యంగా ఉన్న కొన్ని విలువలు, ఆలోచనలు, పద్ధతులు ఉండాలి. ఈ విధంగా చేస్తే సుస్థిరతకి సంపూర్ణంగా దోహద పడటానికి అవకాశం ఏర్పడుతుంది. 'కరుణ, కృతజ్ఞత, వైవిద్యాన్ని గౌరవించటం, బాధ్యత తీసుకోవటం, వికేంద్రీకరణ, సామరస్యము, దూర ప్రాంతాల నుండి కాక స్థానికంగా దొరికే వనరులను ఉపయోగించటము' మొదలైన విలువల ద్వారా ప్రవర్తన సూచికలు, లక్ష్యాలు, ప్రగతి స్థాయి మొదలైనవి అంచనా వేసుకోవచ్చు.

❀ విలువల ఆధారిత సుస్థిర పద్ధతుల చక్రం ద్వారా హక్కుల ఆధారంగా కాక బాధ్యతల ఆధారంగా మౌళిక మార్పు చేసి ప్రపంచ పర్యావరణ నియంత్రణ సాధించాలని కోరుకోవటమే 'లైఫ్' ఉద్దేశ్యం.

2. **'లైఫ్' కి సంబంధించిన జ్ఞాన సంగ్రహాలయాన్ని ఏర్పాటు చేయటం** - 'జి-20' సభ్య దేశాల వ్యాపార సంస్థల, సమూహాల, వ్యక్తుల మంచి పద్ధతులను క్రోడీకరించి, ఒక జ్ఞాన సంగ్రహాలయం ఏర్పాటు చేసుకోవాలి. ఇటువంటి జ్ఞాన సంగ్రహాలయం వ్యక్తుల, గుంపుల జీవన విధానాలలో మార్పులు తీసుకు రావటానికి అభివృద్ధి మార్గదర్శకాలు నిర్దేశించటానికి, ప్రకృతిని సంరక్షించటానికి, కార్బన్ ఫుట్ ప్రింట్స్‌ని తగ్గించటానికి దోహద పడతాయి.

3. **ప్రపంచ స్థాయిలో విధాన నిర్ణయాలు** చేసేటప్పుడు పునాది స్థాయి ఇన్నోవేషన్ల (గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్స్)ను మానవాళికి సేవ చేసే ఒక ప్రత్యేక సంపద గా గుర్తించాలి. వీటిని మిగతా ఇన్నోవేషన్లతో కలుపకుండా ప్రత్యేక రకంగా పరిగణించాలి. మానవాళికి పునాది స్థాయి ఇన్నోవేటర్లు అతి ముఖ్యమైన ఆస్తి. తక్కువ వనరులతో ఎక్కువ ఫలితాన్ని చూపించి ఆర్థికాభివృద్ధిలో ప్రత్యేకమైన పాత్రను ఈ ఇన్నోవేషన్లు పోషిస్తున్నాయి. ఆర్థిక చక్ర పద్ధతిలో ఉన్న 6 కార్యాలలో మూడింటిని ఈ ఇన్నోవేటర్లు సంపూర్తిగా అమలు చేస్తున్నారు. ఆర్థికాభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించే 'తిరిగి వాడటం (రీ యూజ్), తిరిగి ఉపయోగం (రీ సైకిల్), మరమ్మత్తు (రిపేర్)' ఈ మూడింటిని పాటించే వారు పునాది స్థాయి ఇన్నోవేటర్లు. పర్యావరణ సమస్యల పరిష్కారంలో వారు చేస్తున్న కృషికి సముచిత స్థానమివ్వటం మన తక్షణ కర్తవ్యం.

4. **స్థానిక వినియోగదారుల** కొరకు స్థానికంగా కాలాల వారిగా లభించే ఆహారాన్ని ప్రోత్సహించటం. 'జి-20' సభ్య దేశాలు స్థానికంగా పండించి, ప్రక్రియ చేసి, నిలువ చేసి, విలువ జోడించిన ఆహార పదార్థాలను తమ ప్రజలు వాడేలా ప్రచారం చేస్తూ ప్రోత్సహించాలి. ఇది మానవుల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో శ్రేయస్కరం. స్థానిక వస్తువులను స్థానికంగా వాడితే రవాణా, ఇంధన ఖర్చులు కూడా ఆదా అవుతాయి. స్థానికంగా పండే ఆహారాన్ని స్థానికంగానే వినియోగిస్తే ప్రాంతాల వారీగా లభించే ప్రత్యేకమైన పంటలు, పళ్ళు, కూరగాయల రకాలను సంరక్షించిన వాళ్ళమవుతాం. పైగా కాలాల వారి ఆహార వినియోగంతో పంటలను సంరక్షించటానికి వినియోగించే రసాయనాల వాడకం తగ్గి, తాజా మరియు ఆరోగ్య దాయకమైన ఆహారం అందించవచ్చు.

5. **ప్రస్తుత ఆధునిక అలంకరణ, దుస్తుల** స్థానంలో ప్రకృతిసిద్ధమైన అలంకరణ, దుస్తులకు ప్రోత్సాహం : ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ మొత్తం 10% కర్బన ఉద్గారాలకి కారణం అవుతోంది. ఇది అంతర్జాతీయంగా విమానాలు, వర్తకపు ఓడలు విడుదల చేసే కర్బనం కన్నా ఎక్కువ. 'జి-20' సభ్య దేశాలు అన్ని విధాలా పర్యావరణానికి, ప్రకృతికి హాని చేయని సుస్థిర ఫ్యాషన్ పద్ధతులను, అలంకరణ సామగ్రిని ప్రోత్సహించాలి. ఈ పరిశ్రమలో ఉండే వస్తువులకి, తయారు చేసే పద్ధతులకి, వాటాదారులకు, విధాన నిర్ణయాలు చేసేవాళ్ళు, కంపెనీలు, వినియోగదారులు వీరంతా కర్బన తటస్థత ఆధార ఫ్యాషన్ సెక్టార్ ను ప్రోత్సహించాలి. దీంతో సమానత్వము, సామాజిక న్యాయము, జంతు సంరక్షణ, పర్యావరణ సంరక్షణ వైపు దృష్టిని కేంద్రీకరించాలి.

6. **బాధ్యతాయుత వ్యర్థాల విసర్జన** మరియు విచక్షణతో కూడిన వినియోగాన్ని ప్రోత్సహించడం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చెత్తను సేకరించటం-వేరు చేయడం చాలా వరకు అనధికారిక రంగంలోనే జరుగుతోంది. దీనిని అధికారిక రంగంతో సంబంధాలు పటిష్ఠపరిచి, మెరుగుపడేలా చేయాలి. వ్యర్థాల యాజమాన్యం సక్రమంగా పని చేయకపోవటానికి కారణం సరియైన అవగాహన, విద్య లేకపోవటం. ఈ వ్యర్థాల సమస్యను అధిగమించటానికి శుభ్రతలో గౌరవం ఉందనే భావన, అది మన బాధ్యత అనే ఆలోచన, బాధ్యతగా వ్యవహరించిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం మొదలైన చర్యలతో మన పట్టణాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు.

(సశేషం - వచ్చే సంచికలో.....)

# పామరుల జ్ఞానం విను - చాటు : అదే "పల్లెసృజన"




- కందుకూరు రమేష్ బాబు

సికింద్రాబాద్ సమీపంలోని వాయుపురిలో వున్న 'పల్లెసృజన' అనే కార్యాలయం ఒక "గ్రామీణ విశ్వవిద్యాలయం" అంటే అతిశయోక్తి ఏమాత్రం కాదు. దాని వ్యవస్థాపకులైన పోగుల గణేశం గారిని ఈ విశ్వవిద్యాలయానికి (యూనివర్శిటీ) వైస్ ఛాన్సలర్‌ని మించిన విద్యావేత్త అనే చెప్పాలి. అవును మరి. ఆయన అతి త్వరలో దేశంలోని సుమారు రెండు వందల యాభైమంది హాజరయ్యే ఒక వైస్ ఛాన్సలర్ల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించవలసి ఉన్నది. అక్కడ తాను గ్రామీణ భారతదేశం లో నిశ్శబ్దంగా కృషి చేస్తున్న దేశీయ మేధావులు, ప్రకృతి శాస్త్రవేత్తలు, అపురూప ఆవిష్కర్తల గురించే చెప్పేది ఉన్నది. మొత్తంగా ఈ దేశానికి కావాల్సిన సంపత్తిని అందించేది పామరులుగా భావించి నిర్లక్ష్యం చేయబడిన ఆ గ్రామీణులే అని చెప్పే ఉద్దేశ్యం ఉన్నది. హాజరయ్యే వేర్వేరు విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లు తాము బాధ్యత వహిస్తున్న విద్యాలయాలన్నవి అసలు అర్థంలో విశ్వ విద్యాలయాలు కానే కావని చెప్పడానికి ఆయన ఉద్యుక్తులవుతున్నారు. ఎవరేమనుకున్నా సరే, ఇన్నేళ్ళ స్వాతంత్ర్య భారతావణిలో ఆయా విశ్వ విద్యాలయాలు ఇప్పటికీ గ్రామీణ ప్రజల జ్ఞానాన్ని గౌరవించే పనిని తలకెత్తకోలేదని, వాళ్ళ శాస్త్రీయతను అంగీకరించే అడుగులు ముందుకు పడనేలేదని ఆయన నిర్మొహమాటంగా చెప్పబోతున్నారు.

అందుకే వారి గురించి చిన్న పరిచయం రాయడానికి తనని సైన్యంలో బ్రిగేడియర్ స్థాయిలో పదవీ విరమణ చేసిన దేశభక్తుడు అని చెప్పడంకంటే, వారు పల్లెసృజన వ్యవస్థాపకులు అని చెప్పడం ముఖ్యం అని తోస్తున్నది. తాను సైన్యంలో చేసిన కృషిని పక్కకు పెట్టి, 2006 నుంచి మొదలెట్టిన 'పల్లెసృజన' కార్యక్రమం గురించి, అది స్థాపించిన నాటి నుంచి ఇప్పటిదాకా సుమారు ఐదు వందల మంది ఆవిష్కర్తలను గుర్తించి, వారిలో కొందరికి 'పద్మశ్రీ' వంటి పురస్కారాలు రావడం దాకా చేసిన మహత్తర కృషి గురించి గర్వంగా చెప్పవలసి ఉన్నది. ఒక్క మాటలో ఆయన మారుమూల దేశీయ జ్ఞానులను వెతికి పట్టుకుని, ప్రపంచ పటంలో పెడుతున్న మహనీయులు. ఆ జ్ఞానుల ఆవిష్కరణలు ఎట్లా స్థానిక రైతాంగం, వృత్తిదారుల పనిని సునాయాసం చేసిందో, అవి ఆయా ఉత్పత్తులను ఎట్లా గణనీయంగా పెంచాయో చెబుతూ నేను ఎంచుకున్న పల్లెటూరు పర్యటన ఎట్లా దేశీయ జ్ఞానానికి పెద్దపీట వేయాలో బోధపరచడం విశేషం. అందుకు వారికి హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తూ తన పూర్తి ఇంటర్వ్యూ వచ్చే నెలలో ప్రచురించే ముందు ఈ పరిచయం ఒక ఉపోద్ఘాతం.

సంవేదన ఉన్న మనుషులు వేరు. గణేశం గారు ఇప్పటి సిద్ధిపేట జిల్లాకు చెందిన వారు. 1972లో మెకానికల్ ఇంజనీర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి బయటకు వచ్చి, ఆ సంవత్సరమే సైన్యంలో చేరేందుకు శిక్షణ కోసం డెహ్రాడూన్‌కి వెళుతూ ఉంటే తన మాతృమూర్తి నరసమ్మ గారు ఒక మాట అడిగారట. "మళ్ళీ తిరిగి వస్తావా బిడ్డా" అని! దానర్థం యుద్ధంలో అతడికి ఏమవుతుందో అని కాదు. నిజానికి అమ్మగారికి అప్పట్లో సైన్యం అంటే తెలియదు. యుద్ధం అంటే అస్సలు తెలియదు. కానీ, తన కొడుకు దూరం వెళుతున్నడని మాత్రం తెలుసు. అప్పట్లో దూరం అంటే దూరమే. ఇప్పట్లా దూరం–దూరం కాదు. ఆ మాటకు తాను 'వస్తానమ్మా' అని చెప్పి, తాను 35 ఏళ్లు సైన్యంలో పని చేసి, 'బ్రిగేడియర్' గా పదవీ విరమణ చేసి, తిరిగి వచ్చారు. ఆసారి అమ్మ దగ్గరకే కాదు, 'వచ్చానమ్మా' అంటూ ఆయన పల్లెలకు వెళ్లారు. తల్లి వంటి గ్రామాల చెంతకు చేరారు. నిజానికి తాను సైన్యంలో చేసిన ఘన కార్యాలు ఎన్ని ఉన్నా, అవి ఎంత మాత్రం చెప్పరు ఆయన. వారికి పల్లెటూరుపై దృష్టి పడింది. పల్లెల్లోని సృజనకారుల ప్రతిభా సంపత్తిపై వారికున్న వివేకం పై గురి కలిగింది. ఆ

మహనీయుల కృషిని ప్రపంచానికి చాటాలని ఆయన పర్యటించడం ప్రారంభించారు. ఆ పనికి పెట్టుకున్న పేరు "శోధయాత్ర". అలా శోధించిన పిదప ఆయా వ్యక్తులను సమాజం ముందుకు తెచ్చి, వారి ఆవిష్కరణలకు గౌరవం కలిగిస్తూ, విస్తారంగా అవి ప్రజలకు చేరేందుకు నడుం కట్టారు. అట్లా ఆయన సైన్యం నుంచి వచ్చాకే 'పల్లెసృజన' కారుల బ్రిగేడియర్‌గా మారారు. దీనంతటికి కారణం చాలా లోతైనది, గంభీరమైనది. అది మన దేశీయ విజ్ఞానాన్ని నిండా ముంచిన పరాయి చదువుల సారమే. అవును మనం దాదాపు రెండు శతాబ్దాలుగా పాశ్చాత్య భావనలో కొట్టుకుపోతూ అనాదిగా పల్లెలో సాగుతున్న వ్యక్తిగతమైన ఆవిష్కరణలను నిర్లక్ష్యం చేయడమే అంటారాయన. వ్యక్తిగత ప్రావీణ్యతతోనే సమాజం ముందుకు నడిచినది మనం మరచిపోవడమే పెద్ద తప్పిదం అంటారాయన. కానీ, ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అన్నది పెద్దయెత్తున వాడుకలోకి వచ్చింది. అది నిజానికి పాశ్చాత్య భావన. వాస్తవానికి మనలా వాళ్ళకు మనుషులు లేరు. మనకున్నంత వైవిధ్యమూ లేదు. కానీ ఆ విధానం మనవద్దకు చేరింది. వ్యక్తిగత ప్రావీణ్యతలను కాదని ఆ వ్యవస్థీకృత సృజనాత్మకత కోసం మన సమాజాలు సైతం మనవి కాని చదువుల భారిన పడి, నేల విడిచి సాము చేయడం మొదలు పెట్టాయి. ఆ చదువు సహజంగానే దేశీయ విజ్ఞానం పట్ల నిర్లక్ష్యానికి కారణమైంది.

అలా జరిగిన అన్యాయం కారణంగా సమాజంలో సృజనాత్మకత ఉన్నవాళ్ళు సమాజానికి సహాయం చేయలేని స్థితి ఏర్పడింది. ఇక్కడే బ్రిగేడియర్ గారు తన 'పల్లెసృజన'ను అసలైన సైన్యంగా ఎంచుకునేలా చేసింది. ఒకకరొకరిగా దేశీయ మేధావులు, స్థానిక సృజన శీలురు, ఎందరో ఇన్నోవేటర్లను గుర్తించి, వారి ఆవిష్కరణలకు గుర్తింపు, హోదా, గౌరవం కల్పించి, ఆ జ్ఞానం ప్రజలకు చేరేలా విస్తరించేలా కృషి చేసేలా ఉత్తేజితం చేసింది. ఇక్కడొక మాట నేను వారిని కలవగానే, పల్లెటూరు గురించి పర్యటిస్తున్నాను అని చెప్పినప్పుడు వారు పరమ సంతోషభరితంగా ఇదంతా చెప్పడం నా అదృష్టం. ఇప్పుడు మీరు దూరం అంటే ఏమిటో పోల్చుకోగలరని భావిస్తాను. అదేమిటో కాదు, మనకు మనం దూరం కావడమే. ముఖ్యంగా ఒక చెట్టు తన వేర్లను చూసుకోవడం మరవడం. అర్థమైంది అనుకుంటాను. నిజానికి దూరం అన్నది విస్మయం కలిగించే విషయమే. ఇప్పుడు దూరం అన్నది దగ్గర అయింది. ఎన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా కూడా దూరం అనిపించదు. ఆ దూరాన్ని చేరాలంటే వేగంగా వెళ్ళే అవకాశం వచ్చింది. ఆ వేగంలో మధ్య ఉన్న పరిసర ప్రపంచం ముఖ్యంగా గ్రామీణ విశ్వం మన అసలు విద్యాలయం అదృశ్యమైంది. దగ్గరా దూరమే అయింది. అందుకే ఆయన నిదానంగా నడకను యెన్నుకున్నారు. 360 డిగ్రీలలో కళ్ళకు కనపడేలా నడక మీద ఆధార పడ్డారు. ప్రతి మూడు నెలలకు మూడు రోజుల పాటు జ్ఞాన శోధన పేరిట ఇరవై నుంచి అరవై మంది




కందుకూరి రమేష్ బాబు

సభ్యులతో స్వచ్ఛంద కార్యకర్తలతో కలిసి గ్రామాలకు నడుస్తారు. నడుస్తూ గ్రామీణులను కనిపెడతారు. వారి నుంచి నేర్చుకుంటారు. అదే బ్రిగేడియర్ గణేశం గారి ప్రధాన కార్యక్రమం. విశేషం ఏమిటంటే, పల్లెసృజనలో లేదా గ్రామీణ సమాజంలో పేర్కొనదగిన 'విలువ – సంవేదన' అంటారాయన. వాళ్ళ అమ్మ అంత దూరం వెళుతున్నావు, తిరిగి వస్తవా? అనడంలో అదే సంవేదన ఉంది. తాను సైన్యం విడిచి ఇంటికి రాగానే పల్లెకు పయనం కావడానికి కారణం కూడా ఆ సంవేదనే. సంవేదన అంటే అది ఇతరుల బాధను చూసి, అర్థం చేసుకునే గుణం. ఆ బాధను తాము అంతర్ముఖం చేసుకునే తీరు. అదే నడకలో తనని కట్టి పడేసిన విలువ అన్నారాయన. అదే గ్రామీణ జీవితంలోని ప్రత్యేకత అని వారు అన్నారు. ఆ సంవేదనలోంచే స్వచ్ఛంద కార్యాచరణ పుట్టింది. ఆ కార్యాచరణే సకల ఆవిష్కణలకు మూలం అని ఉత్సాహంగా చెప్పారాయన.

చదువు, సంధ్యా లేనివారు, పామరులు అనుకునే ఈ జనులు తోటివారి కష్టాలను తీర్చి, సంఘ జీవితాన్ని ఆనందమయం చేస్తున్నారు. అదే 'సృజన' ప్రయోజనం అని గర్వంగా చెప్పారాయన. వాస్తవానికి "ఎందుకు బ్రతికున్నాం" అన్న మాటకు "మనం జీవిస్తున్న పట్టణ జీవితంలో జవాబు లేదు. కానీ, పల్లె జీవులకు ఆ ప్రశ్నకు అర్థం తెలుసు" అన్నారాయన. "గ్రామీణులు పక్కవాళ్ళు ఆనందంగా ఉండాలని ఆశిస్తారు. పక్కవాళ్ళు ఆనందంగా ఉండాలంటే వారి కష్టాలను పరిష్కరించాలి అన్న ఇంగితం వారికుంది. అందుకోసం మనసా వాచా కర్మణా చేసే ప్రయత్నమే "సృజన". అదే నిజమైన "ఆవిష్కరణ"గా గణేశం గారు బోధపర్చడం విశేషం. పల్లెల్లో పామరులుగా భావించే వారిలో నిండుగా ఉన్న ఈ సంవేదనే వారిని జ్ఞానులను చేసిందంటూ, అలాంటి జ్ఞానులను గురించి మీ పర్యటనలో వినండి, పల్లె పల్లెలో మబ్బులు కమ్మిన సూర్యుల వంటి ఆ సృజనకారులను గురించి లోకానికి తెలియజేయండి" అని వెన్ను తట్టారు వారు. బ్రిగేడియర్ గణేశం గారికి శిరస్సు వంచి నమస్సులు. మిత్రులారా, వారిని ఇప్పటిదాకా కలవకపోతే తప్పక కలవండి. ఒక్క మాటలో వారు పల్లెసృజన గురించిన ఆకాశవాణి ని వినండి. వారిని పరిచయం చేసిన మిత్రులు 'జయనాగ మోహన్ మందా" గారికి హృదయపూర్వక ధన్యవాదములు.

**– కందుకూరి రమేష్ బాబు,** సామాన్యశాస్త్రం గ్యాలరీ. ●

# పల్లె జ్ఞానం

**బెండ పంట సస్యరక్షణకు సేంద్రియ పద్ధతి:**

**అజీత్‌సింగ్ లక్ష్మణ్ సింగ్ జడేజా,** మడక తాలూకా, మాండవి జిల్లా, ఖచ్, రాజస్థాన్.

అజీత్ భాయ్ తనకున్న కొద్ది పొలంలో చాలా పంటలతో పాటు బెండ కూడా పండిస్తూ ఉంటాడు. బెండ మొక్కలలో ఆకులు వాడిపోయి, రాలిపోయే జబ్బుకు ఆయన తానే స్వయంగా తయారు చేసుకున్న ఒక కషాయాన్ని వాడుతాడు. రెండు లీటర్ల పులిసిపోయిన మజ్జిగలో 5 కిలోల బెల్లము, 2 లీటర్ల గోమూత్రం కలిపి, కలియబెడతాడు. 16 లీటర్ల స్ప్రే పంపులో, 200 మి.లీ. ఈ కషాయాన్ని కలిపి, 5 రోజులకు ఒకసారి పంటపై పిచికారి చేస్తూ ఉంటాడు. ఇలా చేయటం వలన చెట్లు కాయలు పచ్చగా ఉండటమే కాక, ఆకులు ఎండిపోయి, రాలిపోవటం తగ్గుతుంది.

దీనికి అదనంగా అతను తోటి రైతు భూపేందర్ భాయ్ సహాయం తో జిల్లేడు, వేప ఆకులను సమానంగా తీసుకుని వాటిని మెత్తగా రుబ్బి, నీటిలో నానబెట్టి, కొద్దిసేపటి తర్వాత ఆ నీటిని వడకట్టి, పంటపై పిచికారి చేస్తాడు. ఇలా చేయటం వల్ల చెట్లకు అదనపు శక్తి వచ్చి, ఎక్కువ కాపు కాస్తాయి అంటాడాయన.

భూపేందర్ భాయ్‌కి 14 గోవులు, 25 గేదెలు ఉన్నాయి. వీటి మేతకై అతను జొన్నలు పండిస్తాడు. తన పశువులకు సోకే పొదుగు వాపు వ్యాధి నుండి రక్షించుకోవటానికి వాటికి అరటి పండులో కర్పూరం కలిపి తినిపిస్తాడు.



**మేకలు బలంగా పెరగటానికి దేశీయ పద్ధతి:**

**నట్వర్ భాయ్ నినమా,** జునావాడ్ తాలూకా, లింఖేడా, దాహోడ్, రాజస్థాన్.

నట్వర్ భాయ్ ముఖ్య పంటలుగా బెండ, గోరు చిక్కుడు పంటలు పండిస్తుంటాడు. తన పంట ఆరోగ్యంగా పెరగటానికి ఆయన



వేప, పులిసిన మజ్జిగ, జీవామృతం లను నీటిలో కలిపి పంటపై పిచికారి చేస్తూ ఉంటాడు. దీనితో పంటలు ఆరోగ్యంగా, ఏపుగా పెరుగుతాయి. ఆయన తన ప్రతి పంటలో అంతర పంటగా కంది వేసి, తామర పురుగు ప్రధాన పంటకు సోకకుండి రక్షించుకుంటాడు.

ఈయన ఆవులను, గేదెలను, మేకలను పెంచుతాడు. వాటికి అజీర్తి వలన పొట్ట ఉబ్బరించినపుడు 'కాశిం తోరా (తగిరస)' పండ్లను అవి పసుపు పచ్చగా మారి పండ్లు అవుతున్న దశలో ఒక పది పండ్లను చిదిపి, నీటిలో కలిపి పశువు చేత రోజుకు రెండుసార్లు తాగిపిస్తాడు. దీనికి ఈ పద్ధతే కాక అతను లేత బెండ మొగ్గలను 10–15 తీసుకొని మెత్తగా దంచి, 500 మి.లీ. నీటిలో కలిపి పశువు చేత రోజుకు రెండు సార్లు తాగిపిస్తాడు. కడుపులో గ్యాస్ ఏర్పడటం వలన పశువుల ఆయాస పడుతున్నపుడు వాటి నోటిలో చెక్క ముక్క పెడితే అవి ఎక్కువ ఇబ్బంది పడవు అంటాడాయన.

మేకలు కొన్నిసార్లు జబ్బు పడి నీరసంతో నిల్చోలేక పోతాయి. ఆ సమయంలో ఈయన గచ్చకాయ గింజలను తీసుకొని మెత్తగా నూరి, నీటిలో కలిపి నాలుగు రోజుల పాటు మేకలకు తాపించినట్లయితే అవి తమ పూర్వపు శక్తిని పొందుతాయి.

మేకలకి విరేచనాలు వేస్తూ ఉంటే దానికి మందుగా బూరుగ చెట్టు బెరడును పొడిగా చేసి, కుసుమ నూనెలో కలిపి 10 గ్రా. ఈ మిశ్రమంలో కొద్దిగా నెయ్యి కలిపిమేకలకు రెండు రోజులు తినిపిస్తే విరోచనాలు తగ్గుముఖం పడతాయి.

మనుషులకు కానీ, పశువుకు కానీ విరోచనాలు ఎక్కువ అయినపుడు మునగ చెట్టు బంకను నేరుగా తినిపిస్తే విరోచనాలు తగ్గుముఖం పడతాయి.

**పశువులకు విరిగిన కొమ్ములు తిరిగి మొలవటానికి:**

**లత్తాబేన్ పటేల్,** ఓల్పాడ్ తాలూకా, సూరత్ జిల్లా, రాజస్థాన్.

తనకున్న పశువులను రక్షించుకోవటానికి లత్తాబేన్ రకరకాల గృహ వైద్యాలను వాడుతూ ఉంటుంది. ముఖ్యంగా వాటి కొమ్ములు విరిగి పోయినపుడు తిరిగి పెరగటానికి ఆమె తనకు తెలిసిన మందు వాడుతూ ఉంటుంది. ఆమె పది అడవి బీరతీగ ఆకులను గుప్పెడు మెంతులతో



కలిపి బాగా మెత్తగా నూరి, ముద్ద చేసి, దానిని  కొమ్ము విరిగిన చోట పశువుకు పూస్తే 5–6 రోజులలో తిరిగి పశువుకు కొమ్ములు రావటం మొదలవటమే కాక, శాశ్వతంగా జరిగే నష్టాన్ని తగ్గిస్తుంది.

ఆమె పశువులకు మూత్రం రాని పరిస్థితి ఉన్నపుడు మందుగా మోదుగ పూలను తీసుకుని, బకెట్టు నీటిలో ఒక గంటసేపు నానబెట్టి పశువు చేత రోజుకు రెండుసార్లు తాగిపిస్తే మూత్రం సాఫీగా అవుతుంది. ఈ పూలు ఎక్కువగా ఎండా కాలంలోనే లభిస్తాయి కనుక ఆమె వీటిని సేకరించి ఎండబెట్టి నిలువ చేసుకుని, అవసరమైనపుడు వాడుతుంది.

పశువులు కొన్నిసార్లు పచ్చి గ్రాసాన్ని తినటం వలన పొట్టలో నులిపురుగులు పడుతూ ఉంటాయి. అటువంటపుడు పశవులు పేడను పుర్రుగా పోస్తుంటుంది. పొట్ట కూడా ఉబ్బరంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో వాటికి ఉపశమనం కలిగించటానికి ఆమె 500 గ్రా. తంగేడు ఆకులను తీసుకుని, మెత్తగా దంచి, 2 లీటర్ల నీటిలో కలిపి పశువుచేత తాగిపిస్తుంది. తాగిన రెండు మూడు గంటలకే పశువుకు గణనీయమైన ఉపశమనం కలుగుతుంది. ఈ దశలో ఆమె మజ్జిగలో చిటికెడు నల్లఉప్పు కలిపి పశువుకు తాగిపిస్తుంది. దీంతో జీర్ణ ప్రక్రియ వేగవంతం అవుతుంది.

**పశువులలో అతిసార నివారణకు చింతచెట్టు బెరడుతో చికిత్స:**

ఇన్నోవేటర్: **మంజులాబేన్ ధీరూభాయ్ పటేల్,** భాతా ఫల్యూ గ్రామం, ఖాట్వాడీ పోస్ట్ & తాలూకా, వాల్సర్ జిల్లా – 396385, గుజరాత్.

కొన్నిసమయాలలో పశువులు పచ్చిమేత ఎక్కువగా తిని, లేదా చెడిపోయిన, కుళ్ళిపోయిన పదార్థాలు తిన్న ఫలితంగా అతిసార వ్యాధి బారిన పడుతుంటాయి. పేడలో దుర్భరమైన వాసన వుండి, రక్తము, చీము కూడా పడుతూ వుంటాయి. దీనికి సరియైన జాగ్రత్త తీసుకోకపోతే పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. దీని నివారణకై మంజులా



భేన్ చింతచెట్టు బెరడును వాడుతుంది. ఆమె 500 గ్రా. చింతచెట్టు బెరడును తీసుకుని బాగా ఎండబెట్టి, కాల్చి బూడిద చేస్తుంది. రెండు స్పూన్ల ఈ బూడిదలో 300 మి.లీ. నీటిని జోడించి, బాగా కలిపి పశువుకి రోజుకి రెండుసార్లు చొప్పున రెండు రోజులపాటు తాగిస్తుంది. దీంతో మంచి ఫలితం ఉంటుంది. తానీ పద్ధతిని తన తండ్రివద్ద నేర్చుకున్నానని, ఇప్పటికీ ఇదే వాడుతున్నానని చెప్పారామె. వైద్యం జరుగుతున్నపుడు పశువుచేత ఏవిధమైన పచ్చిదాణా తినిపించకూడదు. నీరు మాత్రం సమృద్ధిగా తాగిస్తూ వుండాలని జాగ్రత్తలు చెప్పిదామె.

**పశువు తిరిగి చూలుకు రాకపోతే నెమలి ఈకతో వైద్యం:**

ఇన్నోవేటర్ : **కాంజీభాయ్ ధాన్‌జీ ఠాకూర్,** టోరారా గ్రామం, హార్జీ తాలూకా, పాతాన్ జిల్లా. గుజరాత్.

ఒకసారి ఈనిన పశువులు ఒక్కొక్కప్పుడు రెండవసారి చూలుకు రావటం ఆలస్యమవుతూ వుంటుంది. ఇటువంటి సందర్భాలలో తాను చెప్పిన చిట్కా వాడితే మంచి ఫలితం ఉంటుందని అంటున్నారు కాంజీభాయ్. నెమలి ఈకలోని వెంట్రుకల కొసభాగాలను కత్తిరించి, సజ్జ రొట్టెలలో చుట్టి పశువుచేత తినిపించాలి. ఇలా ఒక్కసారి మాత్రమే చేయాలి. దీనివలన పశువు తిరిగి చూలుకు వచ్చే అవకాశాలు మెరుగుపడతాయి.



ఈ పద్ధతిని మేము పరీక్షించి నఫలీకృతమైనామని చెప్తున్నారు ప్రతాప్‌జీ ఠాకూర్, కాలోజీ ధాంజీ ఠాకూర్, కానాభాయ్, ఖేంగాభాయ్, బార్వాడ్‌లు.

**వంగ తోటలో ఆకుముడత పురుగు నివారణ:**

ఇన్నోవేటర్ : **ముఖేష్ భాయ్ అమతాభాయ్ రబారీ,** బిలియా గ్రామం, సిద్ధాపూర్ తాలూకా, పాతన్ జిల్లా. గుజరాత్.

వంగ తోటల్లో ఆకుముడత పురుగు పెద్ద సమస్యగా వుంటుంది. వాతావరణం మబ్బుగా వుండి, మంచు ఎక్కువ కురుస్తున్న ప్రదేశాలలో రసం పీల్చే పురుగు చేరి అది ఆకుముడతకు దారి తీస్తుంది. దీనివలన వంగచెట్టు కొత్త ఆకులు వేయలేదు, చిగురు కూడా రాదు. పర్యావసానంగా పంట దిగుబడి దెబ్బతింటుంది. ఇటువంటి పరిస్థితుల్లో

ముఖేష్ భాయ్ రాబరి జిల్లేడు, గన్నేరు, గోమూత్రం, నాచు ఉపయోగించి స్వంతంగా క్రిమి సంహారిణిని తయారు చేసుకుంటారు.

దీనికై రెండున్నర కిలోల జిల్లేడు ఆకులు, రెండున్నర కిలోల గన్నేరు ఆకులను మెత్తగా నూరి, ఆ మిశ్రమానికి 10 లీటర్ల నీటిని జోడించి సన్నని సెగపై చాలాసేపు మరగనివ్వాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రమంలో రెండున్నర లీటర్ల గోమూత్రము, ఒక కిలో నాచు/ పాచిని కలిపి 24 గంటలసేపు కదలకుండా ఉంచాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి, 500 మి.లీ. ద్రావణాన్ని పంటపై పిచికారి చేయాలి. ఈవిధంగా రోజు విడిచి రోజు చొప్పున ఆరు రోజులపాటు పిచికారి చేయాలి. దీనితో పంటను ఆశించిన తెగులు నశించి కొత్త చిగురు వేసి పంట పూతకు వస్తుంది.



చుట్టుప్రక్కల రైతులు కూడా ఈ ద్రావకం పనితీరును గమనించి తాముకూడా తమ పంటల్లో ఉపయోగిస్తున్నారు. నాచు, పాకుడుని తప్పనిసరిగా 24 గంటలసేపు తప్పనిసరిగా ద్రావకంలో ఉంచటం వలన మంచి ఫలితాలు వస్తాయట. పిచికారి చేసేటపుడు ఆకులన్నీ పూర్తిగా తడిసేలా జాగ్రత్త తీసుకోవాలి. ముఖేష్ భాయ్ రాబరీ తనకున్న 5 బీగాల పొలంలో కాయగూరలే కాక, పశువులకై గడ్డిని కూడా పెంచుతూ వుంటాడు. మూడవ తరగతి వరకే చదువుకున్న ఇతను గత 40 సంవత్సరాలుగా కొత్త విషయాలను తెలుసుకుని సేంద్రియ వ్యవసాయంలో కొత్త పద్ధతులను అవలంభిస్తూ వున్నాడు.

### మీ చిట్కాలను 'పల్లెసృజన'కు తెలియజేయండి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇటీవల సేంద్రియ వ్యవసాయం బాగా అభివృద్ధి చెందుతోంది. ఈ విధానంలో మీరు కూడా ఏవైనా వినూత్న పద్ధతులను పాటించి, మీ పంటలను రక్షించుకున్న విధానం, మీ పశువులకు చేసిన వైద్య వివరాలను 'పల్లెసృజన'తో పంచుకోండి. వాటిని మన పత్రికలో ప్రచురిస్తాము. వాటిని ఇతర రైతులు కూడా ఆచరించి, తాము కూడా లాభం పొందుతారు. ఈ విధంగా మీరు అందించిన చిట్కాలు సమాజానికి ఎంతో ఉపయోగపడటంతో పాటు, వారికి ఆర్థికంగా మానసికంగా లాభాలను చేకూరుస్తాయి.

-ఎడిటర్

# సమస్యలకు ఆహ్వానం

'పల్లెసృజన' ఇంతవరకు సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు (ఇన్నోవే షన్‌లను) వెతికి, వెలుగులోకి తీసుకు రావడానికి స్వచ్ఛందంగా గత 18 సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నది. వాటివల్ల పునాది స్థాయి ఇన్నోవేటర్ల సృజనాత్మక శక్తి వెలుగులోకి రావటంతో పాటు, ఎంతోమందికి శారీరకంగా, ఆర్థికంగా, సమయ పరంగా ఎంతో లాభం చేకూరింది. అంతే కాక పునాది స్థాయి ఇన్నోవేషన్లు ఎన్నో అందుబాటులోకి రావటం, గ్రామాల్లోనే ఎంతోమందికి ఉపాధి లభించటం జరిగింది.

గత 18 యేళ్ళ ఈ ప్రయాణంలో పరిష్కారాలు వెతికిన అనుభవంతో సమాజంలో వున్న సమస్యలను కూడా వెతికి పల్లెసృజన కుటుంబంలో వున్న ఇన్నోవేటర్ల ద్వారా పరిష్కారాలు చేయిస్తే సమాజానికి ఇంకా లాభం చేకూరు తుందని భావించాం. ఈ ప్రయత్నంలో మీ సమస్యలను మీవద్దనుండి సేకరిం చాలని నిర్ణయించుకున్నాం.

గ్రామాల్లో మీరెవరైనా వ్యక్తిగతంగా లేదా నలుగురికీ సంబంధించిన ఏదైనా సమస్యకు పరిష్కారం వుంటే బావుంటుంది అనుకుంటున్నారా? ఐతే అటువంటి సమస్యలను క్రింద ఇచ్చిన వాట్స్ యాప్ నంబర్లకి పంపగలరు. ఎన్ని సమస్యలైనా పంపవచ్చు. పరిష్కారాలను మా ఇన్నోవేటర్ల సహాయ సహకారాలతో వెతికే ప్రయత్నాలను, వాటి ప్రగతిని మీకు 'పల్లెసృజన' పత్రిక ద్వారా తెలియజేస్తూ వుంటాము.

చుట్టూ ఉన్న సమాజంలోని కష్టాలను గమనించండి. ఆ కష్టాలను సంపూర్తిగా అవగాహన చేసుకొని వాటి నివారణకై సమాజంలో చర్చలు జరపండి. సరియైన పరిష్కారాన్ని ఇన్నోవేట్ చెయ్యండి. అది ప్రజలకు అందు బాటులో ఉండేట్లుగా, అవసరానికి తగ్గట్లుగా, వైవిధ్యానికి వాతావరణానికి తోడు చేసేట్లుగా ఉండాలి. ఇలాంటి ఇన్నోవేషన్లు ప్రజలకు చేరిస్తే ఈ దేశం నిజమైన ఆత్మ నిర్భరత ను సాధిస్తుంది. మీకు ఎటువంటి సాంకేతిక పరమైన అవసరాలున్నా'పల్లెసజన' ను సంప్రదిం చడానికి సంశయించకండి. సమస్య పరిష్కారానికి మీ ఆలోచనను తెలియజేసినా, అది కార్యరూపం దాల్చేలా చేద్దాం.

- పల్లెసృజన.

వాట్స్ యాప్ నంబర్లు :

బ్రిగేడియర్ గణేశం, 9866 00 1678, వీరరాఘవ రెడ్డి: 81257 99904 / 79890 38186




# విలక్షణ ప్రయోగశీలి, మట్టి మనిషి మన చింతల వెంకట్ రెడ్డిని వరించిన 'పద్మశ్రీ' పురస్కారం

- పల్లె వీరరాఘవ రెడ్డి



పద్మశ్రీ పురస్కారం - 2020

'మట్టి మనిషి'గా పేరుగాంచిన హైదరాబాద్ లోని ఆల్వాల్ ప్రాంత నివాసి, 74 సంవత్సరాల 'చింతల వెంకట రెడ్డి' దాదాపు సేంద్రియ, ఆదర్శ రైతులు అందరికీ చిరపరిచయమైన పేరు. వీరు మన తెలుగు వారు కావడం తెలుగు రాష్ట్రాలు చేసుకున్న అదృష్టం. కానీ విచిత్రం ఏమిటంటే వీరి పద్ధతికి మన ప్రాంతం కన్నా, ఉత్తరాది రాష్ట్రాలలో వీరు చాలా మంది సేంద్రియ రైతులకు ఆదర్శప్రాయుడు అవటం. ఐదు దశాబ్దాలకు పైగా తాను నమ్మిన 'మట్టి'పైననే ఎన్నో ప్రయోగాలు చేసి, యావత్ రైతాంగానికి మట్టి విలువ తెలియజేయాలనే తపనగల రైతు చింతల వెంకట రెడ్డి. తన ధ్యాసంతా "రైతులు, పంటలు, మట్టి" ఈ వలయంలోనే తిరుగుతునే ఉంటాయి.

"పంచ భూతాలలో ఒక్కటైన మట్టి, మనిషికి చేయని మేలంటూ లేదు" అని మనసా, వాచా, కర్మణా నమ్మిన వ్యక్తి ఆయన. హైదరాబాద్ నగర శివార్లలో గల 'కీసరగుట్ట' రహదారిలో 'ఔటర్ రింగ్ రోడ్డు'కు సమీపంలోని "కుందన పల్లి" గ్రామంలో గల వెంకటరెడ్డి వ్యవసాయ భూమిలో ప్రధాన సాగు "ద్రాక్ష". దీంతోపాటు వరి, గోధుమ, జొన్న, కూరగాయలు కూడా పండిస్తూ వుంటాడు. ఎన్నో సంవత్సరాలుగా తాను నమ్ముకున్న మట్టిపై అనేక ప్రయోగాలు చేస్తూ సాధించిన విజయాలకు అంతర్జాతీయ స్థాయిలో 'పేటెంట్'ను కూడా పొందాడు. వీరు పండించిన వరి, గోధుమల్లో మానవులకు అతి ముఖ్యమైన 'ఎ' విటమిన్, 'సి' మరియు 'డి-3' విటమిన్‌లు పుష్కలంగా ఉన్నట్లు పరీక్షలలో తేలింది.

మట్టిలోనుంచి పుట్టే మొక్కలకే ఎన్నో మంచి లక్షణాలుంటే, ఇక మట్టిలో ఎన్ని అద్భుత శక్తులు దాగుండాలి? అని ఆలోచించి అవి తెలుసుకోటానికి ఎన్నో రకాల ప్రయోగాలు చేశాడు. తన పొలంలోని అన్ని రకాల పంటలకు మట్టినే ఎరువుగా అందిస్తాడు. చీడ పీడల నివారణకు కూడా మట్టినే పిచికారి చేస్తారాయన!.

పొలంలోనే ఎండాకాలంలో ఒకవైపు మూడు అడుగుల లోతులో ఒక గుంత తీసి ఆ అడుగున వున్న మట్టిని, ఒకచోట, పైబాగాన వున్న మట్టిని మరొకచోట వేరువేరుగా కుప్పగా పోసి (దీన్నే 'లోపలి మట్టి', 'పై మట్టి' -"టాప్ సాయిల్, సబ్ సాయిల్" అంటారు), దాన్ని బాగా ఎండబెట్టి, వర్షానికి తడవకుండా ఒక టార్పాలిన్ కాని, గడ్డిని కాని దానిపై వేసి నిలువ వుంచుకోవాలి. అవకాశం ఉన్నవారు ఒక గదిలో ఉంచి ఆ మట్టిని ఉంచుకోవాలి. ఇలా సేకరించిన మట్టి ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లో వర్షానికి లేదా నీటిలో తడవ కూడదు. ఆ మట్టిని మీ పంటలపై చీడ పీడలు తీవ్రతంగా వున్నప్పుడు, 5 రోజులకోసారి మీరు దాచి వుంచిన లోపలి మట్టిని 200 లీ. నీటిలో 20 కిలోలు వేసి, బాగా



కలియతిప్పాలి. కొద్ది సమయం తర్వాత పూర్తిగా తేరుకున్న నీటిని వడబోసి ఎటువంటి పంటలపైన అయినా సరే పిచికారి చేస్తే అన్ని రకాల పురుగులూ నశిస్తాయి.

అలాగే పంటలు ఏపుగా పెరగాలంటే 200 లీటర్ల డ్రమ్ములో 10 కిలోల 'లోపలి' మట్టి, 10 కిలోల 'పై' మట్టిని కలిపి పిచికారి చేస్తే పంటలు ఆరోగ్యంగా, ఏపుగా పెరుగుతాయి అంటరాయన.

**చీడ–పీడలు మట్టితో నశించటానికి కారణం :**

"చీడ పురుగులు ప్రధానంగా పంట మొక్కలలోని ఆకులు, కాండం, ఫలాల లోని రసాన్ని, గుజ్జును తిని బ్రతుకుతాయి. ఈ మట్టిని స్ప్రే చేయటం వల్ల ఆకులపై పిచికారి చేసిన మట్టిని తింటే వాటికి జీర్ణం కాదు. ఎందుకంటే వాటికి కాలేయం ఉండదు. అంతేకాక, మట్టిని పిచికారి చేసినప్పుడు పురుగుల శరీరంపై పడటం వల్ల శ్వాస ప్రక్రియ జరగదు. ఎందుకంటే అవి శరీరంతోనే శ్వాస తీసుకుంటాయి, వాటికి ఊపిరితిత్తులు ఉండవు.

ఇదే లోపలి మట్టిని కలిపిన నీటిని పంటకు అందించినట్లయితే అదే పంటకు ఎరువుగా మారుతుంది. ఇలా పంట మొత్తం మీద 4–5 పర్యాయాలు మట్టి నీటిని పంటకు అందిస్తే చాలు ఎన్ని ఎరువులు వేసినా ఎదగనంతగా పంట ఎదగటంతో పాటు, దిగుబడి కూడా అధికంగా వస్తుంది. ఈ పద్ధతి వల్ల మొదటి సంవత్సరం నుండే పంటలలో అధిక దిగుబడులను సాధించవచ్చని నిరూపితమైంది.

అంతర్జాతీయ స్థాయిలో పేటెంటు పొందింది కేవలం "ఈ జ్ఞానం భారత దేశానికి చెందినది" అని తెలియజేయటానికే తప్ప మరేదో లాభాలను ఆర్జించి కాదు అంటారాయన. నేను అది కూడా చేయకుంటే 'భవిష్యత్తులో మట్టిపై హక్కులు మావి అని అభివృద్ధి చెందిన దేశాలు వాదిస్తాయేమో' అన్న ఉద్దేశ్యంతోనే అంతర్జాతీయ పేటెంటు తీసుకున్నాను అంటారాయన.

చింతల వెంకట్ రెడ్డి గారు ఈ మట్టితోనే మరో ప్రయోగం చేసి అద్భుత విజయం సాధించాడు. లోపలి మట్టిని తీసుకుని మెత్తగా తయారు చేసి, దాన్ని జల్లెడ పట్టి, వచ్చిన మెత్తటి మట్టి 20 కిలోలకు అర లీటరు ఆముదము నూనె కలిపి, ఏ చెట్టుకైనా సరే (వంకాయ నుండి పండ్ల చెట్ల వరకు) మొదలు వద్ద పిడికెడు ఆముదపు మట్టిని వేసినట్లయితే వాటిని ఎటువంటి చీడ పీడలు ఆశించవు. సాధారణంగా వంకాయ పంటలో పుచ్చు లేకుండా కాయలు రావడం అసాధ్యం. కానీ, ఈ పద్ధతి వల్ల ఎటువంటి పుచ్చు లేని వంకాయ పంట వచ్చింది. దీన్ని చాలా మంది రైతులు ఆచరించి ఫలితం పొందుతున్నారు.

గతంలో 2019–20 ప్రాంతంలో మన దేశానికి 'మిడతల దండు' రాబోతోంది. అది ఒక్కసారి దేశంపై దాడి చేసిందంటే చాలు





ఎటువంటి పంటనైనా, ఆఖరికి వేప చెట్లతో సహా ఎటువంటి చెట్లనైనా కేవలం నిమిషాల్లో తినేసి పోతాయి. వాటిని అరికట్టే విధానమే ప్రపంచంలో ఎక్కడా లేదు అని తెలిసి చాలా ప్రపంచ దేశాలు భయపడి పోయాయి. కొన్ని దేశాలను ఈ మిడతల దండు ఆక్రమించి, విపరీతమైన నష్టాన్ని కూడా చేయటం జరిగింది. ఆ సమయంలో చింతల వెంకట్ రెడ్డి గారు 'పల్లెసృజన' ద్వారా దీనికి మందు మనవద్దనే ఉంది, కేవలం మట్టి కలిపిన నీటిని పంటపై ఒకటి రెండు సార్లు పిచికారి చెయ్యండి చాలు, మిడతలు ఆ పంట వైపు రావు అని ఒక మెసేజ్ ను వాట్సాప్, యూ ట్యూబ్‌ల ద్వారా ప్రచారం చేయగా, ఆ మెసేజ్‌ను యావత్ దేశంలో కోట్లాది మంది చూసి, ఉత్తరాది రాష్ట్రాల వారు ఆచరించారు. కొన్ని ప్రాంతాలలో మిడతల దండు పంట వద్దకు వచ్చినట్టే వచ్చి, వెనక్కు మళ్ళి పోయిందని అక్కడి రైతులు తెలియజేశారు.

ఇదే విషయాన్ని మన ప్రధాని నరేంద్ర మోడీ గారు కూడా విదేశాల్లోని ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ "మిడతల దండు మా దేశాన్ని ఏమీ చేయలేక పోయింది, అందుకు మా వద్ద 'లోకల్ టెక్నాలజీ' ఉంది" అని సగర్వంగా చెప్పుకొన్నారు. ప్రధాని తమ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో వెంకట్ రెడ్డి గారి పేరున ప్రత్యేకంగా ప్రస్తావించి, ఆయన సులభ పద్ధతిలో రైతులకి మేలు చేయటాన్ని ప్రశంసించారు.

ఎటువంటి రసాయన ఎరువులు, మందులు ఉపయోగించాల్సిన అవసరం లేకుండా మట్టితోనే 30 సంవత్సరాలుగా తన పంటను రక్షించుకుంటూ, యావత్ భారత దేశంలోని రైతాంగాన్ని ప్రభావితం చేసిన చింతల వెంకట్ రెడ్డి గారికి భారత ప్రభుత్వం 2020లో 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. భారత ప్రధాని కూడా వీరిని ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందే అంతర్జాతీయ పేటెంటుకు దరఖాస్తు చేసుకున్న సమయంలో ప్రపంచ అగ్రదేశమైన అమెరికా అధ్యక్షులు 'జార్జి బుష్' గారు 2006వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి సమక్షంలో చింతల వెంకట్ రెడ్డి గారిని "వీరు ఎంతో అద్భుత విజయం సాధించారు" అని అభినందించారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాల ప్రభుత్వాలు, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు వీరిని అనేక పురస్కారాలతో అభినందించారు.

ఎంతో సులభమైనది, ఖర్చు లేని ఈ వ్యవసాయ విధానాన్ని తెలుగు రైతాంగం తమ పంటలపై ప్రయోగాత్మకంగా ఉపయోగించుకుని వ్యవసాయ ఖర్చులను గణనీయంగా తగ్గించుకుంటారని 'పల్లెసృజన' అభిప్రాయ పడుతున్నది. ఈ మట్టిమనిషిని మనసారా అభినందించిస్తోంది 'పల్లెసృజన కుటుంబం'. ●

# ఎన్.ఐ.ఎఫ్. వారి ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ (ఫైన్ - 2023) పురస్కారాలు




స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

ఎన్.ఐ.ఎఫ్. వారి జాతీయ ద్వైవార్షిక పునాది స్థాయి ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో విజేతలకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 10 నుండి 13, 2023 వరకు రాష్ట్రపతి భవన్ లోనే జరిగిన "ఫెస్టివల్ ఆఫ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్ – 2023)" ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో బహుమతులు పొందిన అనేక మంది ఇన్నోవేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన కొందరి వివరాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

## పోక చెక్క ఆకులు మడిచే యంత్రం



ప్రోత్సాహక బహుమతి

**యం. చిన్న కను,**

నమ్మకల్, తమిళనాడు.

మనం సాధారణంగా విస్తరాకులు చేయటం చూశాము. అరటి ఆకులు, బోదెలతో అల్పాహారం చేసేందుకు పల్లెములు, చెంచాలు, దొప్పలు మొదలైన వాటి గురించి విన్నాము. 58 సంవత్సరాల చిన్నకను వాళ్ళ ప్రాంతానికి అనువైన యంత్రాన్ని రూపొందించాడు. వాళ్ళ ప్రాంతంలో పోక చెట్లు ఎక్కువగా సాగు చేస్తారు. వాటి ఆకులను వృధా పోనీయకుండా, ఈయన ప్లేట్లు, దొప్పలు, చెంచాలు మొదలైనవి తయారు చేసే యంత్రాలను రూపొందించాడు. ప్లేట్లు తయారు చేయటానికి 4 నుంచి 12 అంగుళాల వ్యాసంలో వేరువేరు హైడ్రాలిక్ ప్రెస్ యంత్రాలను రూపొందించాడు. బయట మార్కెట్లో లభించే వాటికన్నా ఇవి చాలా సమర్థవంతంగా పని చేస్తాయి. 8 గంటలలో 1700 ప్లేట్ల వరకు తయారు చేస్తాయి అది కూడా కేవలం గంటకి 50 రూపాయల ఖర్చుతో. దొప్పలు చేసే యంత్రం ఒక దొప్పను తయారు చెయ్యటానికి అయ్యే సమయం కేవలం 4 సెకండ్లు మాత్రమే. ఈ యంత్రమే పోక ఆకులను కావలసిన సైజుకి కత్తిరించి, హైడ్రాలిక్ ప్రెస్ చేసే సమయం లోనే వేడిని అందించటం ద్వారా అవి ఎండేలా చేస్తాయి. అంటే ఎండిన ఆకులతో కాక, పచ్చి ఆకులతోనే ప్లేట్లు, దోనెలు తయారు చేసుకోవచ్చు.



ఈయన ప్రస్తుతం ఉపయోగిస్తున్న యంత్రాలను తయారు చేసి, అభివృద్ధి చేయటానికి 10 సంవత్సరాలు పట్టింది. చాలా సులభంగా చిన్న పిల్లలు, మహిళలు కూడా ఈ యంత్రాన్ని ఉపయోగించే విధంగా రూపొందించాడు. తక్కువ పెట్టుబడితో వ్యాపారం చెయ్యాలి అనుకునే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. 3 నుండి 3.5 లక్షల ఖరీదు చేసే ఈ యత్రాలతో ఒక వ్యక్తి రోజుకి ఖర్చులు పోను రూ. 3 వేల వరకు నికర లాభాన్ని ఆర్జించవచ్చు. "నేను ఈ యంత్రాలకి జీవిత కాలం గ్యారంటీ ఇస్తాను. 20 యేండ్ల వరకు ప్రతి రోజూ వాడినా మొదటి రోజు పని చేసిన విధంగానే పని చేస్తూ ఉంటుంది". అంటాడు చిన్నకణు. తాను ఇంత వరకు 300కు పైగా యంత్రాలను అమ్మానని, ఎంతోమంది వీటిని లాభసాటిగా ఉపయోగిస్తున్నారని, సులువుగా ఉపయోగించ టానికి వీలుగా ఉండే ఈ యంత్రాలను వాడమని అందరినీ ప్రోత్సహిం చాలని, అందరికీ ఉపాధి దొరకాలన్నదే తన లక్ష్యం అంటాడీయన.

పోక చెట్టు ఆకులతో వివిధ రకాల ఉపయోగకరమైన, ప్రకృతికి హాని చెయ్యని వస్తువులను తయారు చేసే యంత్రాలను తయారు చేసిన చిన్నకణుని ఎన్ఐఎఫ్ వారు ప్రోత్సాహక బహుమతితో సత్కరించటం జరిగింది.

### 'కాన్నీ నంబర్ 1' పేరిట అధిక ఉత్పత్తినిచ్చే ఉల్లి రకం

ప్రోత్సాహక బహుమతి

**పూనంచంద్ పటీదార్**

ఝలావర్, రాజస్థాన్



వేలైన ఉల్లి రకాలు చాలా మంది రూపొందించినప్పటికీ రాజస్థాన్ లోని ఝలావర్ ప్రాంతానికి చెందిన 54 సం. "పూనంచంద్ పటీదార్" రూపొం దించిన 'కాన్నీ నంబర్-1' రకం ఉల్లి పాయలలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఈయన రూపొందించిన ఉల్లిగడ్డలు ఎకరానికి 160 క్వింటాళ్ళ వరకు దిగుబడి నివ్వటమే కాక, గడ్డలు పెద్దగా ఉండి, చీడ పీడలను తట్టుకోవటమే కాక, కమ్మని రుచితో ఘాటుగా ఉంటాయి. ఈయన తన ఉల్లి రకం గురించి చెబుతూ "ఇవి దాదాపు 9 నెలల వరకు చెడిపోకుండా ఉంటాయని, తేమను కోల్పోవని, సమాన మందం కల పొరలు ఉంటాయని, మామూలు రకాలకన్నా అధిక దిగుబడినిస్తాయని, మార్కెట్‌లో మామూలు రకాలకన్నా, కిలోకి 3 నుండి 5 రూపాయలు ఎక్కువ ధర పలుకుతాయని" చెప్తారు.

సాధారణంగా ఉల్లిపాయలు పండించే ఈయన ఒకసారి ఒక రకం మిగిలిన రకాలకన్నా మంచి గులాబీ రంగులో ఉండి, సైజు పెద్దగా ఉండటం గమనించి, వాటిని ఎంపిక పద్ధతిలో 7 సంవత్సరాలు మార్చి మార్చి వేసి, ఇప్పుడు తాను రూపొందించిన "కాన్నీ నం.-1" రకాన్ని స్థిర పరిచాడు. తాను ఉల్లిపాయల సాగును తన తాతగారైన కాన్నీరాంజీ వద్ద నుండి నేర్చుకున్నాను కనుక తాను రూపొందించిన రకానికి ఆయన పేరిట 'కాన్నీ నం.-1'గా నామకరణం చేశానని చెప్తాడు. ఇప్పటి వరకు ఆయన దాదాపు 2 టన్నుల విత్తనాలను విక్రయించగా, అనేక వందల మంది ఉల్లి రైతులు లక్షలాది రూపాయలు ఆర్జించి, స్థితిమంతులు అయ్యారని అంటారాయన. తనకు తాను ఒక బీగా (0.6 ఎకరా)లో 10 లక్షల రూపాయల వరకు ఆర్జించానని చెప్తాడు.

ఉత్తమమైన ఉల్లి రకాన్ని రూపొందించి, ఎంతోమంది రైతులకి



ఆర్థిక పరిపుష్టి మార్గాన్ని చూపించిన 'పూనం భాయ్'కి ఎన్ఐఎఫ్ వారు ప్రోత్సాహక బహుమతితో సత్కరించారు.

### 'యం-జామిని' సువాసన గల ధాన్యం

ప్రోత్సాహక బహుమతి

**మౌసమీ బిస్వాస్**

ముషీదాబాద్, పశ్చిమ బెంగాల్



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వరి రకాలపై ప్రయోగాలు చేసి, ఉత్తమమైన సువానన గల వరి రకాన్ని సృష్టించిన మొదటి మహిళా రైతుగా కీర్తి గాంచింది 48 సంవత్సరాల "మౌసమీ బిస్వాస్". ఈమె సువానన గల, పొట్టిగా ఉండే "లలిత్" వరి ధాన్యం రకాన్ని, సువాసన లేని 'ఐఆర్-36' పొడవు రకం ధాన్యాన్ని సంకరణం చేసి తాను అనుకున్న 'యం-జామిని' రకాన్ని రూపొందించింది. ఆమె ఉపయోగించిన రెండు రకాలు కూడా అధిక దిగుబడిని ఇచ్చేవే కనుక ఈ కొత్త రకం కూడా అధిక దిగుబడినిచ్చేదిగా తయారైంది. దీనిలో పోషక విలువలు అధికంగా ఉండి, సువాసన కలిగి ఉండి, చీడపీడలను తట్టుకుంటుంది. ఒకవిధంగా మార్కెట్‌లో లభించే అన్ని రకాల సువాసన వరికన్నా, ఇది మేలైనదని చెబుతుందావిడ. ఈ వరి ప్రత్యేకతలను గురించి చెబుతూ ఆమె "హెక్టారుకు 45 క్వింటాళ్ళ వరకు దిగుబడి వస్తుందని, చాలా తక్కువ విత్తనాలు వాడితే చాలని, తక్కువ నీరు, తక్కువ ఎరువు, తక్కువ క్రిమి సంహారక మందులతో ఎక్కువ దిగుబడినిస్తుందని" అంటోంది. తాను ప్రయోగాలకై వాడిన 'లలిత్' రకం 125 నుండి 130 రోజుల్లో కాపుకు వస్తుందని, అలాగే 'ఐఆర్-36' రకం 112-115 రోజుల్లో కాపుకు వస్తుందని, కానీ తాను రూపొందించిన "యం-జామిని" రకం 100 రోజుల్లోనే కాపుకు వస్తుందని తెలియజేసింది. ఇది వివిధ రకాల భూములలో వివిధ ఎత్తులలో కూడా పెరుగుతుందని, ఒక హెక్టారుకు కేవలం 1500 రూపాయలే ఖర్చవుతుందని చెప్పింది.

వీరి కుటుంబంలో 7 మంది సభ్యులు. పెద్దన్నయ్య కష్టంతోనే అందరూ బ్రతకాలి. ఆయన అకస్మాత్తుగా కాలం చెయ్యటంతో కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత తాను తీసుకొని కలకత్తా విశ్వ విద్యాలయంలో తన చదువును మధ్యలోనే అర్ధాంతరంగా ఆపేసి, తనకు



ఏవిధమైన వ్యవసాయ జ్ఞానము లేకపోయినప్పటికీ, తమ పొలంలో రోజుకు 10 నుండి 14 గంటల వరకు కష్టపడి పని చేసి, జొన్న, వరి, కూరగాయలు పండించడం ప్రారంభించింది. వ్యవసాయం చేస్తుండగా దానిపై మక్కువ ఏర్పడి, రేడియోలలో వ్యవసాయ పాఠాలు వింటూ, కృషి విజ్ఞాన కేంద్రం వారు వివరించే ప్రత్యేక వ్యవసాయ శిక్షణా తరగతులకు హాజరై తన వ్యవసాయ జ్ఞానాన్ని పెంపొందించుకుంది.

తాను వ్యవసాయం చేస్తూ ఉండగా వరి పంటకి చాలా ఎక్కువ మొత్తంలో నీరు ఖర్చవుతుందని గమనించి, 2011వ సంవత్సరంలో తాను ప్రయోగాలు ప్రారంభించి, వర్షాభావ పరిస్థితులలో కూడా మొలిచే 'యం–జామిని' రకాన్ని రూపొందించింది. ఈ పేరే ఎందుకు పెట్టావని అడిగితే 'యం' అంటే తన పేరులోని 'మోషిణి' అని, 'జామిని' అంటే బెంగాలీ భాషలో 'చీకటిలో వెలుగు' అని చెప్పింది. రైతుల జీవితాలలో వెలుగును నింపుతుంది అనే ఉద్దేశ్యంతో తానీ పేరు పెట్టానని వివరించింది. తాను రూపొందించిన 'యం–జామిని' రకం విత్తనాన్ని కిలో రూ. 75/– చొప్పున అమ్ముతున్నానని, ఈ అమ్మకాలు క్షేత్రస్థాయి పరీక్షలలో కృషి విజ్ఞాన కేంద్రం వారు, ఎన్ఐఎఫ్ వారు తను సహాయం చేసస్తున్నారని, వారికి తన కృతజ్ఞతలు తెలియజేసింది.

తక్కువ నీరు ఉపయోగించి, తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాలు ఆర్జించేలా రైతుల జీవితాలలో వెలుగును నింపాలనే ఉద్దేశ్యంతో 'మౌనమీ బిస్వాస్' రూపొందించిన ఈ 'యం–జామిని' రకం వరిని రూపొందించినందుకు ఎన్ఐఎఫ్ వారు ప్రోత్సాహక బహుమతినిచ్చి ప్రోత్సహించారు.

## పచ్చళ్ళకి, సాస్ కి పనికి వచ్చే కొత్తరకం మిర్చి 'పాలి'

ప్రోత్సాహక బహుమతి



**ఆనంద్ మనక్‌లాల్ పటేల్ (50), పురుషోత్తమ్ పటేల్ (51)**

రూపాల్ గ్రామం, గాంధీనగర్, గుజరాత్.

"పాలీ" పేరిట రూపాలీ గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి పండిస్తున్నారు. 'పాలీ' అన్న పదం 'పల్లకి' నుంచి తీసుకొన బడింది. అక్కడి గ్రామస్తులు స్థానికంగా వరదమనీ మాతను పూజిస్తారు. ఒక పర్వదినం నాడు ఆ దేవతని పల్లకిలో ఊరేగిస్తారు. ఆ సమయంలో నెయ్యి నదిలా పారుతుందని అక్కడి ప్రజల నమ్మకం.

ఈ 'పాలీ' రకం మిర్చి ఇతర మిరపకాయల కన్న పొడవుగా ఉండి, మంచి ఎరుపు రంగులో ఉంటాయి. ఆనంద్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు వీటిని పరీక్షించి వలువని జోడించేందుకు ఈ రకం మిరప చాలా బాగా పనికి వస్తుందని మెచ్చుకున్నారు. ఇవి మంచి రంగులో ఉండటమే కాక, మంచి రుచి కలిగి, అనేక రకాలుగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు పురుషోత్తమ్ భాయ్. ఈ మిర్చిని 'పచ్చళ్ళు, పొడులలో, కారం పొడిగా ఊరగాయల్లో అక్కడి ప్రాంతం వారు వాడుతుంటారు. ఈ వాడకాన్నే భారీ మొత్తంలో చెయ్యాలని ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని విదేశాలకు కూడా ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఈ రకం మిరప కాయలు అమ్మి అక్కడి రైతులు హెక్టారుకి 250 క్వింటాళ్ళు (ఎండు మిర్చి 50 క్వింటాళ్ళు) పండిస్తూ హెక్టారుకు లక్ష రూపాయల దాకా లాభం పొందుతున్నారు. ఈ రకం చీడపీడలను సమర్థవంతంగా తట్టుకోగలదు. ఈ మిరపకాయను పశ్చిమ బెంగాల్, గుజరాత్, మహారాష్ట్రలలో కూడా విరివిగా పండిస్తున్నారు.

వివిధ రకాలుగా ఉపయోగ పడే 'పాలీ' రకం మిరపని అందించిన ఆనంద్ మనక్ లాల్ పటేల్, పురుషోత్తమ్ పటేల్ లను ఎన్ఐఎఫ్ వారు ప్రోత్సాహక పురస్కారంతో సత్కరించారు.



# ఆయుర్వేద జ్ఞాన మథనం

## 'వడదెబ్బ' - జాగ్రత్తలు - వైద్యం


ఉమా మహేశ్వర రావు

ఈ సంవత్సరం ఎండలు విపరీతంగా ఉన్నాయన్న విషయం మనందరికీ ఎరకే, అనుభవిస్తున్నాము కూడా. ఇది బయట తిరిగే వారికే కాదు విలాసవంతమైన ఎసి గదుల్లో ఉన్న వారికి కూడా తెలుస్తోంది. కొందరికి బయటకు వెళ్ళకుండా ఇంట్లోనే ఉన్న వారికి కూడా 'వడదెబ్బ' తగిలే అవకాశం ఉంది. ఈ వడదెబ్బ ముఖ్యంగా చిన్న పిల్లలకు, వయసు మళ్ళిన వారికి ఎక్కువగా సోకే అవకాశం ఉంటుంది. కాబట్టి వడదెబ్బ సోకిన తర్వాత హైరానా పడి, ఆపసోపాలు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఎండా కాలాన్ని కూడా ఆనందంగా జయించండి.

ఎండాకాలం బయటకు వెళ్ళే వారు తప్పకుండా తలపాగా లేదా టోపీ లేకుండా బయటకు వెళ్ళకండి. ఈ కాస్త దూరమే కదా అవన్నీ ఎందుకులే అని నిర్లక్ష్యం చేయకుండా, తక్కువ దూరమైనా సరే తలపైన నీడ లేకుండా బయటకు వెళ్ళకండి.

వడదెబ్బ తగిలింది అని తెలిపే లక్షణాలు – తలనొప్పి రావటం, నీరసంగా ఉండటం, కళ్ళు మూతలు పడటం లాంటివి దీని లక్షణాలు. నరాలన్నీ పటుత్వం కోల్పోయినట్లు అనిపిస్తుంది, నోట్లో తడారిపోతుంది. ఇలాంటి లక్షణాలు క(అ)నిపించినపుడు ఈ జాగ్రత్తలు తప్పకుండా తీసుకోండి.

పైన చెప్పిన సూచనలు మీకు అనిపించినపుడు శరీరాన్ని ఐస్ వాటర్ లేదా ఐస్ ముక్కలతో వళ్లంతా తుడుచుకోవటం, ముఖ్యంగా చేతులు, మోకాళ్ళు, వేళ్ళను ఐస్ ముక్కలు లేదా తడి గుడ్డతో బాగా తుడవటం లాంటి పనులు చేస్తూ వీలైనంత ఎక్కువ సేపు శరీరంపైన తడి ఆరకుండా చేయటం మంచిది. ఆ తర్వాత ఉప్పు, పంచదార కలిపిన పలుచటి మజ్జిగను త్రాగాలి. వీలైతే కొబ్బరి నీళ్ళు త్రాగితే మంచిది. వడదెబ్బ తగిలినప్పుడు శరీరం కొన్ని లవణాలను కోల్పోతుంది కాబట్టి వాటిని తీసుకోకుంటే వడదెబ్బ ప్రమాదకర స్థాయికి కూడా చేరుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత బార్లీ, సగ్గుబియ్యం గుమ్మడికాయ రసం, మాదీ పండ్ల రసం, కలబంద, తేనె, ఉల్లిపాయ రసం లాంటి ఇస్తూనే ఉండాలి. వీలైతే 'వట్టివేళ్ల రసం' (దీనినే కొన్ని ప్రాంతాల్లో "నన్నారి" అని సోడా షాపుల్లో విక్రయిస్తుంటారు) ఇస్తే చాలా మంచిది.

ఎక్కువగా ఉక్కపోతకు గురయ్యే వారికి చర్మ వ్యాధులు సంభవిస్తాయి. చెమట కాయలు రావటం, మొదటిమలు లాంటివి వచ్చే వారు 'సుగంధి పాలు', 'అతి మధురం', 'పటిక బెల్లం'లో నీళ్ళు కలుపుకుని త్రాగటం లాంటివి చేసినట్లయితే ఈ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

ఇక ఈ వేసవి కాలంలో రెండు పూటలా స్నానం చెయ్యటం, వేపుళ్ళను తినటం వీలైనంత వరకు తగ్గించండి. అస్సలు తినకుంటే ఇంకా మంచిది. ఆహారంలో 'మసాలా' వీలైనంత వరకు తక్కువగా వేసుకోవాలి, వీలైనంత వరకు ఎక్కువగా 'ఫ్రూట్ సలాడ్'లు చేసుకుని తింటూ ఉండాలి. నీళ్ళు, మజ్జిగ ఎక్కువగా త్రాగుతూ ఉండాలి. మజ్జిగ కూడా వీలైనంత ఎక్కువగా నీరు ఉండేలా చేసుకుని త్రాగితే మంచిది. టమోట, బీట్‌రూట్, క్యారెట్, మామిడి కాయలు, పుచ్చకాయలు, ద్రాక్ష లాంటివి తీసుకోవటం వల్ల మన శరీరంలో ఉష్ణోగ్రత సమగ్రంగా ఉంటుంది.

ఈ ఎండా కాలంలో మనం నీటి శాతం ఎక్కువగా తీసుకోవటం వల్ల కిడ్నీ (కాలేయం) సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి మీరు త్రాగే నీటిలో ఉప్పు, పంచదార లాంటివి కలుపుకుని త్రాగటం వల్ల ఈ సమస్యలు చాలా వరకు తొలగిపోతాయి. ఇవే కాక మూత్ర సంబంధిత సమస్యలు కూడా ఈ కాలం ఎక్కువగా వస్తూ ఉంటాయి కాబట్టి నీరు వీలైనంత ఎక్కువగా త్రాగటం వల్ల ఈ సమస్యల నుంచి బైట పడతారు.

అత్యవసర పరిస్థితుల్లో ఎండలో ఎక్కువగా తిరగాల్సిన పరిస్థితులు వస్తే, అటువంటి వారు ఇంటికి వచ్చిన వెంటనే 'సుగంధ పాల' ను వంటి రాసుకోవచ్చు, త్రాగవచ్చు. అలాగే 'వట్టి వేళ్ళు' ఆయుర్వేద మూలికలు అమ్మే దుకాణాల్లో లభిస్తాయి. వాటిని తెచ్చుకొని ఇంట్లో నిలువ ఉంచుకుని, నీటిలో తడిపి లేదా గోరు వెచ్చగా నీటి వేసి వేడి చేసి వంటికి పూసుకోవచ్చు, త్రాగవచ్చు.

వేసవి కాలంలో 'తాటి ముంజలు' విరివిగా లభిస్తాయి. అవి తినటం వల్ల శరీరం చల్లబడుతుంది అని మాత్రమే చాలా మందికి తెలుసు. వీటివల్ల మరో ఉపయోగం కూడా ఉంది. తాటి ముంజలను తీసుకుని, వాటిని మిక్సీలో మెత్తగా రుబ్బి, ఆ పేస్టును శరీరం మొత్తానికి పూసినట్లయితే శరీరం వీలైనంత త్వరగా చల్లబడి, ఉష్ణ తాపం నుండి బయట పడేస్తుంది. ఈ పద్ధతిని పూర్వీకులు బాగా ప్రయోగించే వారు. ప్రస్తుత సమాజం 'తాటి ముంజలు తినటం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది' అని మాత్రమే అనుకుంటున్నారు. ఇలా తాటి ముంజలను మిక్సీ పట్టి మెత్తని జ్యూస్ / పేస్ట్ లాగా తయారు చేసి, శరీరానికి పట్టించినట్లయితే 'వడదెబ్బ' సోకిన వాళ్ళు కూడా త్వరగా కోలు కుంటారు. కాకపోతే పూర్వం ఇవన్నీ ఉచితంగా లభించేవి కాబట్టి మన పూర్వీకులు పాటించారు. ప్రస్తుతం వీటి ఖరీదు ఎక్కువ కావటంతో వీటిని కేవలం తినటానికే తప్ప వేరే ఉపయోగం లేదు అనుకుంటున్నారు. కానీ, తాటి ముంజలను మిక్సీ పట్టి శరీరానికి పూసినట్లయితే అది నిజమైన, ప్రకృతిపరమైన విధంగా శరీరం లోని ఉష్ణాన్ని అత్యంత త్వరగా తీసివేస్తుంది అన్న విషయం చాలా మందికి తెలియదు.

ఈ పద్ధతులు పాటించక పోతే ప్రస్తుతం ఉన్న ఉష్ణ తాపాన్ని తట్టుకోవటం చాలా కష్టం. శాఖాహారులకు ఈ సమస్యకు కొద్దిగా తక్కువగా ఉండవచ్చు, మాంసాహారులకు ఈ సమస్యలు కొద్దిగా హెచ్చుగా ఉండే అవకాశం ఉంటుంది.

ముఖ్యంగా 'రక్తపోటు' (బిపి), 'మధుమేహం' (షుగర్) ఉన్న వాళ్ళు ఈ పద్ధతులను పాటించక పోతే అనవసరంగా డాక్టర్లను సంప్రదించటం, మందులు వేసుకోవటం లాంటి పనులు చేయాల్సి ఉంటుంది.

●

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం.: 9440286854

# ప్రకృతిలో లభించే వాటితో వైద్య చిట్కాలు

## పుల్లటి నీళ్ల అన్నం.....

ప్రస్తుతం ఏప్రిల్ నెలలోనే ఎండ వేడిమి విపరీతంగా ఉంది. ఇక మే నెలలో తట్టుకోగలమా అని కొందరు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఈ వేసవి తాపాన్ని తట్టుకోవటానికి 'పుల్లటి నీళ్ల అన్నం' ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. దీన్ని మన పూర్వీకులు వేసవి తాపాన్ని తట్టుకోవటానికి, మూత్రంలో వచ్చే మంటను తగ్గించటానికి ఉపయోగించే వారు.

పుల్లటి నీళ్ల అన్నం తయారు చేసుకోవటానికి అందరూ తినగా మిగిలిన అన్నం (చద్ది అన్నం) పారవేయకుండా, దాన్ని శుభ్రంగా కడిగిన ఒక మట్టి పాత్రలో వేయాలి. ఇలా ఉడుకుగా ఉన్న అన్నం వెయ్యకూడదు, చద్ది అన్నం మాత్రమే వెయ్యాలి. అందులో అన్నం మునిగే వరకు గంజి పొయ్యాలి అందులో ఉల్లిపాయ కూడా వేసుకోవచ్చు. ఆ తర్వాత ఒక గుడ్డను రెండు మడతలు చేసి ఆ మట్టి పాత్ర చుట్టూ బాగా గట్టిగా బిగించాలి. ఇలా చేసిన తర్వాత ఆ మట్టి పాత్రను వీలైతే ఉట్టిమీద లేదా అల్మారాలో పెట్టి 3 రోజుల దాకా ఉంచాలి. ఆ తర్వాత ఆ మట్టి పాత్రను తీసి, అన్నాన్ని చేతితో మాగా మెత్తగా పిసకాలి. అలా చేస్తే అన్నం 'జావ' లాగా తయారు అవుతుంది. ఆ తర్వాత ఇందులో తెల్ల ఉల్లిపాయ (సాధారణ ఎర్ర ఉల్లిపాయ కన్నా, తెల్ల ఉల్లిపాయ శరీరంలోని వేడిని బాగా తగ్గిస్తుంది) ముక్కలుగా చేసి, రెండు మూడు పచ్చి మిర్చి ముక్కలుగా చేసి వెయ్యాలి. ఇలా మూడు రోజుల తర్వాత అన్నం పాచిన వాసన వస్తుందని భయపడాల్సిన అవసరం లేదు. గంజిలో ఉంటుంది కాబట్టి అన్నం చెడిపోదు దీన్నే పూర్వీకులు 'పల్నీళ్ల అన్నం' అనేవారు. ఈ జావను ఉదయం పరగడుపుననే త్రాగాలి. ఇందులో ఉపయోగించ గలిగిన వారు చిన్న ముక్కలుగా తరిగిన అల్లం ముక్కలను కూడా వేసుకోవచ్చు.

ఇలా చేయటం వల్ల ఒంట్లో ఉడుకు, వేడి చాలా సమర్థవంతంగా తీసివేస్తుంది. ఎండకు వెళ్ళినా కూడా వడదెబ్బ సోకదు. ఈ ఎండా కాలం దీన్ని తప్పక తింటే ఒంటికి చాలా మంచిది. ఎటువంటి ఎండ వల్ల వచ్చే రోగాలను కూడా రాకుండా చేస్తుంది.

దుసర తీగ (పాతాళ గరుడ)తో వేసవి తాపానికి చిట్కా:

దుసర తీగ పల్లెల్లో విరివిగా, పట్టణాల్లో కూడా చాలా చోట్ల లభిస్తుంది. దీన్నే పాతాళ గరుడ అని కూడా పిలుస్తారు. ఈ దుసర తీగ నేలపైన పాకుతూ పెరుగుతుంది. ఈ దుసర తీగ ఆకులు గుప్పెడు సేకరించి, మంచి నీటిలో బాగా కడిగిన తర్వాత వాటిని ఒక పళ్లెంలో వేసి, ఆకులను చేతితో మెత్తగా పిసకాలి. ఇలా చేస్తే అది జావ లాగా తయారవుతుంది. దాన్ని అలాగే కొద్దిసేపు ఉంచినట్లయితే అది గడ్డ కడుతుంది. అలా గడ్డ కట్టిన తర్వాత అందులో పటిక బెల్లం లేదా తాటి బెల్లం లేదా కొద్దిగా తేనె లేదా చక్కెర వేసి, ఉదయం పూట పరగడుపుననే ఒక చెంచాతో తీసుకుని తినాలి. ఇలా చేసినా కూడా వడదెబ్బ అనేది సోకదు. వడదెబ్బ సోకిన వాళ్ళకు కూడా దీన్ని తినిపించినట్లయితే తొందరగా ఉపశమనం పొందుతారు. ఇలా చేయటం వల్ల కూడా ఎండా కాలం వల్ల వచ్చే దాదాపు అన్ని సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.



దుసర తీగ - ఆకులు



'వైద్య' కొమెర జాజి

సుగంధ పాల మొక్క వేర్లతో వేసవి నుండి ఉపశమనం :

గ్రామాల్లో సుగంధ పాల మొక్కలు విరివిగా లభిస్తాయి. లేదా ఆయుర్వేద మూలికలు అమ్మే దుకాణాల్లో కూడా ఈ సుగంధ పాల వేర్లు లభిస్తాయి. వాటిని తీసుకుని, శుభ్రంగా కడిగి, రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఆ తర్వాత ఉదయం పరగడుపుననే రాత్రి నానబెట్టిన వేర్లు ఉన్న నీటిని తాగాలి. ఇందులో రుచి కొరకు చక్కె, బెల్లం, తేనెలలో ఏదైనా ఒకదాన్ని కలుపుకుని తీసుకోవచ్చు. ఈ సుగంధ పాల మొక్క వేర్లను నీటిలో ఉంచి కషాయం లాగా కూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా చేసినట్లయితే కూడా వేసవి తాపం నుండి ఉపశమనం పొందవచ్చు. వేసవి కాలం ఇలా చేస్తే శరీరానికి ఎంతో మంచి శక్తిని కూడా ఇస్తుంది. ●



సుగంధ పాల మొక్క

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' కొమెర జాజి, ఫోన్ నెం.: 9908411700

## 'తెల్ల గురిగింజ' మొక్కతో ఆరోగ్య ప్రయోజనాలు

గురిగింజ మొక్కలు చాలా రకాలుంటాయి. తెల్ల గురిగింజ, ఎర్ర గురిగింజ, పసుపు గురిగింజ, నల్ల గురిగింజ అని దాదాపు 7 రకాల వరకు ఉంటాయి. కానీ మనకు కనిపించేవి ఎక్కువగా ఎర్ర గురిగింజ, తెల్ల గురిగింజ మొక్కలు మాత్రమే.

ఎర్ర గురిగింజలను కొద్దిగా నీటి చుక్క వేసి గరుకు రాయి మీద రుద్ది చందనం తయారు చేసి, ఆ పేస్టును వేడి గడ్డలపై పూసినట్లయితే గడ్డలోని చీము త్వరగా బయటకు వచ్చి, పుండు కూడా త్వరగా మానిపోతుంది.

కొంత మంది సంతాన లేమి వల్ల బాధ పడుతూ గుళ్ళు, గోపురాలు, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ, సమయం, డబ్బు వృధా చేసుకుంటూ ఉంటారు. ఈ ఖర్చులు భరించలేని వారు తమకు సంతాన యోగం లేదని మదన పడుతూ ఉంటారు. సంతానం కలగక పోవటానికి కొందరికి పురుషుల్లో వీర్య కణాల వృద్ధి సరిగా లేక పోవటం వల్ల సంతానం కలుగజేసే సామర్థ్యం వారికి ఉండదు. పెళ్ళయిన 3 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల వరకు కూడా సంతానం కలుగని వారు చాలా మంది ఉంటారు. అటువంటి వారిలో వీర్యకణాల సంఖ్యను బాగా పెంచి, సంతానం కలుగజేసే సామర్థ్యం కల్పిస్తుంది గురిగింజ మొక్క. ఇందులో ఎర్ర గురిగింజకన్నా, తెల్ల గురివింద మొక్క ఎక్కువ ఔషధ గుణాలు కలిగి ఉంటుంది.

సంతాన సాఫల్యంలో వీర్య కణాలు తక్కువగా ఉన్న పురుషులు తెల్ల గురిగింజ మొక్క ఆకులు తీసుకుని వాటిని మెత్తగా దంచి, అందులో నుండి 30 మి.లీ. ఆకు రసాన్ని తీసి, ప్రతి రోజూ ఉదయం పరగడుపున ఒక గ్లాసు దేశీ ఆవు పాలలో ఈ రసాన్ని కలుపుకుని 3 రోజుల పాటు త్రాగాలి. ఈ ఔషధం తీసుకునే వారు ఈ మూడు రోజుల పాటు కేవలం చప్పిడి కారం అంటే ఉప్పు కలపని కారం ను వేడి అన్నంలో కలుపుకుని మాత్రమే తినాలి. ఎటువంటి కూరలు, పప్పు, చారు లాంటి పదార్థాలు తినకూడదు. కావలిస్తే మజ్జిగ అన్నం తినవచ్చు. ఇలా చేసినట్లయితే పురుషునిలో వీర్యకణాల వృద్ధి పెరిగి, సంతానం కలిగించే సామర్థ్యం వస్తుంది. ఈ ఔషధం తీసుకునే వారు తమ జీవిత భాగస్వామి ఋతుక్రమం వచ్చినపుడు ఉపయోగించి, ఋతుక్రమం అయిపోయి ఆమె స్నానం చేసిన తర్వాత సంసార జీవితంలో పాల్గొన్నట్లయితే వీర్య కణాల లోపం వల్ల సంతానం కలుగని వారికి సంతాన ప్రాప్తి కలిగే అవకాశాలు మెండుగా ఉంటాయి.

## 'దుసర తీగ' మొక్కలో వైద్య గుణాలు

కొందరు స్త్రీలలో కూడా అనేక గర్భస్థ రుగ్మతల వల్ల సంతానం కలుగక పోవటం సంభవిస్తూ ఉంటుంది. అటువంటి స్త్రీలకు ఋతుక్రమం కూడా సరైన సమయంలో రాకపోవటం సంభవిస్తూ ఉంటుంది. ఋతుక్రమం సరైన సమయంలో కలిగే స్త్రీలలో సంతానం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అటువంటి స్త్రీలు తమ ఋతుక్రమం సరైన సమయంలో జరిగేలా చేసుకోవాలి. అప్పుడే స్త్రీలలో అండాలు ఉత్పత్తి చేసే ప్రక్రియ బాగా జరిగి సంతాన లేమి నుండి బయట పడి సంతానాన్ని పొందవచ్చు. ఇటువంటి స్త్రీలలో ఋతుక్రమం సరిగ్గా జరిగి, అంతోద్పత్తి బాగా జరిగేలా, గర్భస్థ దోషాలను సరి చేసేదిగా ఉపయోగ పడుతుంది 'దుసర తీగ' మొక్క. దీన్నే కొన్ని ప్రాంతాలలో శిబ్బితీగ, పాతాళ గరుడ అని కూడా పిలుస్తారు.


బాల నర్సయ్య, నల్గొండ జిల్లా

ఇటువంటి సమస్యలు ఉన్న స్త్రీలు దుసర తీగ ఆకులు గుప్పెడు తీసుకుని, వాటిని మంచి నీళ్ళతో బాగా కడిగిన తర్వాత ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని అందులో ఈ ఆకులను వేసి, చేతితో వాటిని మెత్తగా పిసకినట్లయితే ఆ నీరు ఆకు రసంగా మారుతుంది. ఆ తర్వాత ఆ నీటిని వడకట్టి ఉదయం పరగడుపుననే త్రాగాలి. ఆ ఆకు రసం చేసుకున్న వెంటనే త్రాగాలి. ఆలస్యం చేసినట్లయితే ఈ నీరు గడ్డ కట్టి జున్ను ముద్ద లాగా లేదా తాటి ముంజ లాగా గట్టి పడుతుంది. కాబట్టి ఆకు రసాన్ని తయారు చేసుకున్న వెంటనే త్రాగాల్సి ఉంటుంది. ఈ ఔషధాన్ని ఋతుస్రావం జరిగి, స్నానమాచరించిన తర్వాత 3 నుండి 5 రోజుల పాటు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఔషధం తీసుకునే సమయంలో స్త్రీలు 'చప్పిడి కారం' అంటే ఉప్పు కలపని కారం ను వేడి అన్నంలో కలుపుకుని తినాలి. ఈ పథ్యం తప్పక ఆచరించాలి. ఎటువంటి కూరలు, పప్పు, చారు లాంటివి తినకూడదు. అవసరమైతే మజ్జిగ అన్నం తినవచ్చు.

ఇదే దుసర ఆకులు గుప్పెడు తీసుకుని పెనంపై నూనెలో వేయించి, ఆరిన తర్వాత ఆ స్త్రీ బొడ్డుపైన ఈ వేయించిన ఆకును ఉంచి, ఒక బట్ట కట్టుకున్నయితే ఇంకా బాగా పని చేసి, ఋతుక్రమం సక్రమంగా జరిగేటట్లు, గర్భరోగాలు ఏవైనా ఉన్నా వాటిని కూడా నయం చేసి సంతానం కలిగే విధంగా, పింతోద్పత్తిని పెంపొందింపజేస్తుంది. ●


శిబ్బితీగ
పాతాళ గరుడ
దూసరితీగ మొక్క


తెల్ల గురిగింజ మొక్క

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' బాలనర్సయ్య, ఫోన్ నెం.: 6303903400

**వీరరాఘవ రెడ్డి గారికి,**

మాది మనదనపల్లె సమీపంలోని ఒక కుగ్రామము. మేము ఎక్కువగా పండించే పంట టమోట. కొన్ని సంవత్సరాల క్రితం మన పత్రికలో ప్రచురించిన "బాహుబలి" వెదురు కర్రల గురించిన వ్యాసం చదివినప్పటి నుంచి అడుగుతునే ఉన్నాను, ఇంత వరకు వాటిని అందించటం లేదు. నేను చదివిన వ్యాసం ప్రకారం ఆ వెదురు కర్రలు ఉపయోగించం వల్ల మేము ప్రస్తుతం టమోట చెట్టుకు ఆసరాగా సరుగుడు కర్రలను నాటుకుంటూ ఉంటాము. అవి ప్రతి ఒకటి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆ కర్రలు భూమిలో పాతిన భాగం కుళ్ళిపోయి, కర్ర అక్కడి దాకా విరిగి పోతుంది. అలాగే ప్రస్తుతం కూలీల లేమి, భరించరాని కూలీల కారణంగా పొలంలో సరుగుడు కర్రలు పాతటానికి చాలా ఖర్చు అవుతున్నది మరియు వాటిని తెప్పించుకునేందుకు లారీ బాడుగలు కూడా చాలా పెరిగి పోయాయి. ఇన్ని అసౌకర్యాలతో పాటు, అధిక మొత్తంలో కర్రలు పాతే ఖర్చు పెరిగిపోయి, మేము నష్టాలకు గురవుతున్నాము. అందుకే బాహుబలి కర్రలైతే లారీలో తెప్పించుకోవటానికి తక్కువ ఖర్చు అవుతుంది. ఎందుకంటే సరుగుడు కర్ర లావుగా ఉంటుంది, ఒక లారీలో 5–6 వేల కర్రలు మాత్రమే రవాణా చెయ్యగలము, అవే వెదురు కర్రలైతే 10 వేల వరకు ఒకే లారీలో వస్తాయి అనుకుంటున్నాము. అలా చేయటం వల్ల రవాణా ఖర్చు తగ్గుతుంది. పైగా ఈ బాహుబలి కర్రలకు క్రింది ఇనుప మొన ఏర్పాటు చేసినందువల్ల ఒకే వ్యక్తి పొలంలో వాటిని సులభంగా నాటుకోవచ్చు, ఈ విధంగా కూలీల ఖర్చు తగ్గుతుంది. భూమిలో పాతిన భాగం కుళ్ళిపోయే అవకాశం లేదు కాబట్టి ఒక బాహుబలి కర్ర కనీసం 5–6 సంవత్సరాల వరకు పని చేస్తుందని మేము అనుకుంటున్నాము. కావున దయచేసి వీలైనంత త్వరలో మా కష్టాలకు పరిష్కారం కనుగొని, మమ్మల్ని నష్టాల ఊబినుంచి కాస్త తేరుకునేలా చెయ్యగలరని ఆశిస్తున్నాము.

– **భాస్కర రెడ్డి,** మదనపల్లి, ఆంధ్రప్రదేశ్

**భాస్కర రెడ్డి గారు,**

మీ అవసరాన్ని ఛత్తీస్‌ఘడ్ లో వెదురు కర్రలను తయారు చేసే సంస్థను సంప్రదించి త్వరలో ఒక పరిష్కారానికి వద్దాము. మీలో ఎవరైనా ఈ కర్రను ఉత్పత్తి చేయదలిస్తే దానికి కూడా మనం ప్రయత్నించవచ్చు. – ఎడిటర్

**వీరరాఘవ రెడ్డి గారికి,**

మాది అనంతపురం జిల్లా ముకుందాపురం. మా గ్రామంలోని దాదాపు 90 శాతం మంది రైతులకు బత్తాయి తోటలు ఉన్నాయి. ఒక్క మా ఊరి నుండే కొన్ని కోట్ల రూపాయల బత్తాయి పంట మార్కెట్‌కు వెళుతుంది. దేవుని దయవల్ల ఈ సంవత్సరం బత్తాయి తోటలకు మార్కెట్ లో మంచి రేటు లభిస్తోంది. కానీ, మా అదృష్టం బాగాలేక, ఈ సంవత్సరం ఎండల విపరీతంగా ఉండటం, గత వర్షా కాలంలో సరియైన వర్షాలు రాని కారణంగా చాలా వరకు తోటల్లో పండ్లు అనుకున్న స్థాయిలో కాయ ఊరటం లేదు. ఈ సమస్యకు 'పల్లెసృజన' తప్పక పరిష్కారం చెబుతుంది అని మా మిత్రుడు అమర్‌నాథ్ రెడ్డి చెప్పటంతో మిమ్మల్ని సంప్రదిస్తున్నాము. దయచేసి మా సమస్యకు పరిష్కారం చెప్ప గలరు.

– **సాయినాథ రెడ్డి,** ముకుందాపురం, అనంతపురం జిల్లా.

**సాయి గారు,**

మీ సమస్యకు పరిష్కారం ఈ పత్రికలోనే ప్రచురించాము. పుల్లారెడ్డి గారు చేసినట్లుగా మీరు కూడా రెండు లేదా మూడు బోర్లు వేయించి ఉన్నట్లయితే, ఆ మిగతా రెండు బోర్లను మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న మోటారు కలిగిన బోరుతో అనుసంధానం చెయ్యవచ్చు. ఇది చాలా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో చేసుకోవచ్చు. ఇలా చేయటం వల్ల మీ నీటి కొరత సమస్య కొంత వరకు తీరుతుందని అనుకుంటాను. ప్రయత్నించి చూడండి. మీ అనుభవాలను మాతో పంచుకోండి.

– **వీరరాఘవ రెడ్డి,** పల్లెసృజన.


**FORM IV**

***Statement about ownership and other particulars about newspaper (PALLE SRUJANA)***

| | | | |
|---|---|---|---|
| 1. | Place of publication | : | **102, Vayupuri, Sainikpuri Post,** Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Teelangana |
| 2. | Periodicity of its publication | : | **Bi-Monthly** |
| 3. | Printer's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | Indian |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 4. | Publisher's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 5. | Editor's Name | : | **J. Seshi Mohan** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 2-1-513/2, Nallakunta, Hyderabad - 500 044. |
| 6. | Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | | |

I, **P. GANESHAM**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date28-02-2017

**Signature of Publisher**

# చేతితో నడిపే కల్టివేటర్

సేద్యం ఇక సులభమే....!



ఇన్నోవేటర్
కడివెండి మహిపాల్ చారి
వరంగల్ జిల్లా, తెలంగాణ
2015 భారత రాష్ట్రపతి పురస్కారం

రైతులకు అనుకూలమైన వ్యవసాయ పనిముట్లు
తయారు చేయగలిగితే
గ్రామాల్లోనే పట్టణాలకంటే బాగా బ్రతుకుతెరువు వుంటుంది.
అని నమ్మి రైతులకు అవసరమైన పనిముట్లు,
అదీ సామాన్య రైతులకు అందుబాటులో వుండేలా
తయారు చేయాలన్న సంకల్పంతో తయారైందే ఈ
"చేతితో నడిపే కల్టివేటర్"
ఇక ప్రతి చిన్న రైతూ తన సేద్యాన్ని ఇతరులపై
ఆధారపడకుండా చేసుకునే వీలు కల్పిస్తున్నాడు.
వందమందికి పైగా రైతులు దీన్ని వాడుతున్నారు.
ఒక హెక్టారు పొలాన్ని రెండున్నర గంటల్లో
కేవలం మూడున్నర లీటర్ల డీజిల్‌తో సేద్యం చేయవచ్చు.



వివరాలకు సంప్రదించండి
పల్లెసృజన
77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-40253096
E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org
హనీబీ
NATIONAL INNOVATION FOUNDATION
E-mail : info@nifindia.org www.nifindia.org
Toll Free : 1800 233 5555

పల్లెసృజన పల్లెసృజన వెలుగులోకి తెచ్చిన గ్రామీణ ఆవిష్కరణలు NABARD

# మొక్కల ఎదుగుదల - అడవి పందుల నుండి రక్షణ

## రెండింటికీ ఒకే సేంద్రియ మందు



ఇన్నోవేటర్
తుల్లూరి నర్సింహారావు
ఖమ్మం జిల్లా, తెలంగాణ.

- కొండ ప్రాంతాల్లోని పొలాల్లో పంటలకు అడవి పందుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుంది.
- ఒక్కోసారి పంటలపై ఎంత మోతాదులో ఎరువులు, ఎన్ని రకాల మందులు పిచికారి చేసినా మొక్కల్లో ఎదుగుదల కనిపించదు.
- ఈ రెండు పనులను ఏక కాలంలో చేసే అద్భుత సేంద్రియ పురుగు మందు.
- కేవలం మూలికలతో తయారైన ద్రావణం కాబట్టి పంటలకు, మనుషులకు ఎటువంటి కీడు జరగదు.
- పంట ఎదుగుదలతో పాటు, అధిక పూత, దిగుబడి వచ్చేలా కూడా చేస్తుంది.
- పంటపై రెండు మూడుసార్లు పిచికారి చేస్తే చాలు, అడవి పందులు అటువైపు కూడా రావు. వచ్చినా, మందు ప్రభావం వల్ల పంటను కనీసం తాకవు.
- ఈ ద్రావణాన్ని ఉపయోగించిన రైతులు చాలా బాగా పని చేస్తోంది అని కితాబు ఇచ్చారు.
- ఏ పంటపైన అయినా ఉపయోగించుకోవచ్చు.
- కొన్ని ప్రాంతాల్లో పంటలపై జింకలు, కోతులు కూడా దాడులు చేస్తున్నాయన్న రైతుల కోరిక మేరకు వాటి నుండి రక్షణకు ప్రయోగాలు జరుగుతున్నాయి.







వివరాలకు సంప్రదించండి
పల్లెసృజన
77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-40253096, సెల్ : 9652801700
E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org
హనీబీ
NATIONAL INNOVATION FOUNDATION
E-mail : info@nifindia.org www.nifindia.org
Toll Free : 1800 233 5555

PALLE SRUJANA Telugu Bi-monthly March - April 2024 RNI No. TELTEL 2012/74620

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



పల్లెసృజన సభ్యులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. సభ్యులుగా చేరాలనుకున్నవారు చందా కట్టి, మీ చిరునామాను స్పష్టంగా 9866001678 కి పంపడం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-40253096

లేదా నేరుగా ఈ బ్యాంక్ లో జమ చేయండి.

**M/s Pallesrujana, Canara Bank, Sainikpuri, Secunderabad.**
**SB A/c No. 30232200019150, IFS Code : CNRB0013023**

"Phone Pe"
no 9866 00 1678

QR code for Phone Pe

లేదా

'గూగుల్ పే/ ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9652801700 నెంబరుకు లేదా ఈ క్యుఆర్ కోడ్ ద్వారా పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్సయాప్‌లో పంపండి.

### సభ్యత్వ వివరాలు (ఒక సంవత్సరానికి)

| వివరములు | వ్యక్తిగతం | లైబ్రరి |
|---|---|---|
| మామూలు పోస్టు ద్వారా | 200/- | 1000 |
| రిజిష్టరు పోస్టు ద్వారా | 320/- | 1120/- |